Regd. No.
H. NL. 55
సంపుటి: 56
సంచిక: 28

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

12 7 85
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

పంటపై పన్ను వేస్తాడట అన్న!

రాష్ట్ర బడ్జెటులో ఏర్పడిన లోటు భర్తీ చేసుకోవడానికి కొత్త పన్నులు వేసే కార్యక్రమంలో భాగంగా రైతుల ఫలసాయంపై పన్ను విధించి నీటితీరువా పన్నుమరింత పెంచడంతో ప్రతిపాదనను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. రాష్ట్ర ఏడవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడికి తగు మొత్తం నిర్ణయించుకునేందుకు ఆర్థిక వనరులలో లోటును పూడ్చుకోవడానికి

మా హైదరాబాదు విలేఖరి

540 కోట్లరూపాయల ఆదాయం లభించే విధంగా కొత్త పన్నులు విధిస్తామని ప్రభుత్వం ప్రణాళికాసంఘానికి మాట ఇచ్చింది. ఆమేరకు సామాన్యుడు నిత్యం ఉపయోగించే అటుకులు, మరమరాలు, పచ్చళ్ళు వంటి వస్తువులనుకూడా వదలకుండా గత రెండునెలలనుంచి 18 ఆర్డినెన్సులను జారీచేసి ప్రభుత్వం పన్ను విధించింది. మున్నెన్నడూ లేనివిధంగా ఆర్. టి. సి. ఛార్జీలను, పాలధరను పెద్దమొత్తంలో పెంచి చాలీచాలని ఆదాయంతో బాధపడుతున్న పట్టణవాసుల పాలిట అగచాట్లను మరింత పెంచారు. దీనితోపాటు హైదరాబాద్‌లో సరికొత్తగా వాహనాలనుంచి పార్కింగ్ పన్నును కూడా వసూలుచేయడం ఆరంభించారు.

గత రెండునెలలనుంచి కొత్తగా విధించిన పన్నులవల్ల ప్రభుత్వానికి అదనంగా వందకోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. ఈ పన్నులవల్ల సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపైనే ఎక్కువగా భారంపడింది. తెలుగుదేశంపార్టీకి ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి జరిమానా విధించారనే విమర్శలను ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల అదనంగా మరో 140 కోట్ల రూపాయల ఆదాయం సంపాదించేందుకు ఆశపడి రైతులపై, ఉన్నతవర్గాలవారిపై పన్నులు విధించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. కొత్తగా పన్నులు వేయడానికి గాను మొత్తం 316 పథకాల జాబితాను అధికారులు రూపొందించారట. వాటిలో దేనిపైవేయాలి, దేనిపై వేయకూడదు అని మల్లగుల్లాలు పడుతున్నారని తెలిసింది. వ్యవసాయ ఆదాయంపై పన్నువిధించే ప్రతిపాదనను, నీటి తీరువా పెంపు ప్రతిపాదనను ఇటీవల మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అయితే దేవాదాయ శాఖ మంత్రి శ్రీ యతిరాజారావు దీనిని గట్టిగా వ్యతిరేకించడంతో పెండింగ్‌లో పెట్టారని తెలుస్తున్నది. ఏకారణంచేతనైనా వ్యవసాయపన్నును విధించలేకపోయినప్పటికీ నీటితీరువా పెంపు మాత్రం తథ్యమని అంటున్నారు.

రాష్ట్ర బడ్జెటులో పెద్దయెత్తున లోటును ప్రజలనెత్తిన మోయలేని అధనపు పన్నులభారం మోపేందుకు దోహదం చేసింది. రెండురూపాయల కిలోబియ్యం పథకమేనని చెప్పనక్కరలేదు. ఈ పథకంకింద అయ్యే సబ్సిడీ వ్యయం 160 నుంచి 180 కోట్లమాత్రమేనని చెప్తున్నప్పటికీ వాస్తవానికి ప్రభుత్వానికి 250 కోట్లరూపాయలు ఖర్చవుతున్నదని తెలిసింది. దీనికితోడు జనతాచీరెలు,

రోజురోజుకూ క్రుంగిపోతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే దారి కానక రైతును కొల్లగొట్టాలనితలపెడ్తున్నారు

వస్త్రాలు, ఉచిత పంచెల మరో 50 కోట్లరూపాయలమేరకు ఖర్చవుతున్నాయి. ఆర్థిక పరిస్థితిని అంచనావేయకుండా ఓట్లు దండుకోడానికి సంక్షేమ పథకాలపేరిట గతరెండేళ్ళుగా ఎడాపెడా నిధులను ఖర్చుచేసినందుకు రాష్ట్రప్రభుత్వం ఇప్పుడు చేదుఫలితాలను చవిచూస్తున్నదని నిపుణులు అంటున్నారు. ఎన్ని పన్నులు వేసినప్పటికీ రెండురూపాయల కిలోబియ్యం పథకం కొనసాగినంత కాలం ఆర్థికపరిస్థితి కుదుటపడదని వారు పెదవివిరుస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రామారావుమాత్రం ఆ పథకం తన అధికారానికి కల్పవృక్షంగా భావిస్తున్నందువల్ల వారిచ్చిన సూచనలు పట్టించుకోవడంలేదు. ఆర్థిక పరిస్థితిని కొంతైనా మెరుగుపరచుకోడానికి కిలో బియ్యం పథకంధరను 2-00 నుంచి 2-50 పైసలకు పెంచాలని వారు చేసిన సూచనను అమలుచేయడానికి ముఖ్యమంత్రి సంకోచిస్తున్నారని అంటున్నారు, ఆ విధంగాచేస్తే తన పాపులారిటీ తగ్గుతుందేమోనని ఆయన భయపడుతున్నట్లుగా చెబుతున్నారు.

ఏది ఏమైనప్పటికి ఎన్. టి. ఆర్. ప్రభుత్వం వేస్తున్న పన్నులపట్ల ఆయనను సమర్థిస్తున్న మిత్రపక్షంమాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నాయని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరపైసా చొప్పున ఆర్. టి. సి. చార్జీలను, 20 పైసల చొప్పున పాలధరను పెంచితే నాటి ప్రతిపక్షం ఎగిరిపడి గోలచేసిన మిత్రపక్షాలు రామారావు బస్సు చార్జీలను కిలోమీటరుకు 5 నుంచి 8 పైసల వరకు పాలధరను లీటరుకు 40 పైసలు పెంచితే విమర్శిస్తూ పత్రికా ప్రకటనలు మాత్రమే జారీచేసి ఊరకుండిపోయారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నడూ 100 కోట్ల రూపాయల మేరకు పన్నులు విధించలేదు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం వందకోట్ల పన్నులు విధించి మరో వంద కోట్ల పన్నులకు సన్నాహాలు చేస్తున్నప్పటికీ మిత్రపక్షాలలో చలనం లేకపోవడంవల్ల రాజకీయ పరిశీలకులు విస్మయం ప్రకటిస్తున్నారు.

ఈ విషయం గురించి మిత్రపక్షాల నాయకులను సంప్రదిస్తే మేమేం చేయగలం ప్రజలు రామారావుకు ఓట్లవర్షం కురిపిస్తున్నారు. ఆ ప్రజలే రామారావు పాలనవల్ల విసుగెత్తిపోవాలి, అంతవరకు మాకు ఈ పరిస్థితి తప్పదు అని అంటున్నారు. రామారావు అసలు స్వభావం గుర్తించకుండా ఆయనను నెత్తికెత్తుకుని, ఇంతవరకు ఈనాడు ఆయనను పల్లెత్తుమాట అనలేని పరిస్థితి తెచ్చుకోడానికి తమబాధ్యతకూడా ఉందని వారు వాపోతున్నారు.

—

కుల్లూరు సభ తిరుగుబాటుదారులదా

అజ్ఞవ్వమ్మ ఏ కొన్ని పెద్దవా ళ్ళాగున్న ట్లు, అధికారావకాశాలతో ముం పాగే నాయకులు ఏదిచేసినా చెల్లుతాచే అవుతుందేమో; పార్టీకి అది అసహార మైనా, అవకాశమైనా వారు చేసింది ఒప్పే అవుతుందేమో!

లేకుంటే జిల్లాలో తెలుగుదేశం పటి ష్టతకు, ప్రాభవానికి కంకణం కట్టు కున్నానని చిరాయువకే మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరంగారు, పార్టీ వ్యతిరే కికి పాల్పడిన వ్యక్తులకు పెద్ద పీటవేసి గౌరవించడమేమిటి? అందులో ఒకరి కిద్దరు మంత్రులు ఆమోద ముద్ర వేయడమేమిటి?

జిల్లాలో ఇద్దరు మంత్రులు

7 వతేది రాత్రి కుల్లూరులో జరిగిన సభలో, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, రావెల అంకయ్యగౌడ్ వన్మానాలందుకో వడం ఒక్కటే విశేషమైన విషయం! అదిలేకుంటే ఈ సభకే ప్రాధాన్యత వుండేదికాదు.

పేరుకు ఏదో ప్రారంభోత్సవాలను చూపినప్పటికీ పార్టీపై తన పలుకుబడి పెంచుకోవడానికి గంగాధరం ఈ సభ పెట్టారన్నది నిర్వివాదాంశం. హోం మంత్రి వసంత నాగేశ్వరరావు వస్తారని చెప్పి ఎగ్గొట్టే, మంత్రిలేని కొరత తీర్చ డానికి పంచాయితీల మంత్రి కరణం రామచంద్రరావును హడావుడిగా పిలిపిం చారు. జిల్లా మంత్రి, నల్లపరెడ్డి వర్యులు ఎటూ నెల్లూరులోనే వున్నారు కాబట్టి, ఆయన్నుకూడా తీసుకపోయారు ఒక్కపేరు కూడాపోకుండా ఎమ్మెల్యేలు సమితి అధ్యక్షులందరినీ పిల్చారు. ఆహ్వాన పత్రిక క్రిక్కిరిసిపోయింది పేర్లతో.

అయితే తీరా సభ ప్రారంభమయ్యేసరికి వీరితో మూడొంతుల భాగం అంటు లేరు. కుల్లూరులో అడుగుపెడితే తామకూడా గంగాధరం గ్రూపులో జమపడతామను కున్నారేమో, ఆనంవారుగైర్‌హాజరైనారు. సమితి అధ్యక్షుల ఒక్కరూ రా లే దు. బల్లి దుర్గాప్రసాద్‌రావు తప్ప మరొక ఎమ్మెల్యే లేరు.

పర్చింతల్లా ఎవరంటే, పార్టీనుంచి అన్నగారు బహిష్కరించిన లక్ష్మయ్య నాయుడు; పార్టీ అభ్యర్థులపై తిరుగు బాటుచేసిన రావెల అంకయ్యగౌడ్; బెజ వాడ ఓబుల్‌రెడ్డి; పార్టీ టిక్కెట్టుకూడా పొందలేకపోయిన నల్లపరెడ్డి చంద్ర శేఖరరెడ్డి. ఈ జాబితా చూస్తే ఇది తెలుగు దేశం సభా లేక తెలుగుదేశం అసమ్మతి వాదుల సభా అని సందేహం కల్గింది.

పైపెచ్చు లక్ష్మయ్య నాయుడును గంగాధరమాదుల పొగడ్తలతో ముంచె త్తడం విచిత్రంగా కన్పించింది. పార్టీ విరోధకులకు గురైన ఇందర్ని కలగలప డంలో అంతరార్థమేమో అర్థంగావడం లేదు. రామకృష్ణారెడ్డితో సహా ఇందరు ఎమ్మెల్యేలు సభను బహిష్కరించడానికి దీనికి సంబంధమేమైనావుందా?

ఈ చాణక్యులు వదిలేస్తే, కుల్లూ రులో మంత్రి రామచంద్రరావు దాదాపు 8 లక్షలతో కట్టనున్న రక్షిత నీటిసరఫరాకి శంకుస్థాపన చేశారు. శ్రీనివాసులురెడ్డిగారు హాస్టల్ భవనానికి శిల్పము కత్తిరించారు. జి. ప. చేర్మన్ డాక్టర్ బాలచెన్నయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో గంగాధరం కుల్లూరును అన్నత్రి కావాలని అడిగారు. వక్ఫ్ బోర్డ్ చైర్మన్ శ్రీ సోమశెట్టి డి గ్రీ కాలేజి కోర్కె కోరారు.

○ ○ ○

ఈ మంత్రుల ద్వయం అదేరోజు ఉదయం విడవలూరులోకూడా పర్యటిం చారు. కుల్లూరులో తె. దే. తిరుగుబాటు దారులను కౌగలించుకుంటే విడ వలూరులో కాంగ్రెసు వాదుల సేవలందు కున్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామరెడ్డితో కలిసి మంత్రులిద్దరూ కాంగ్రెసు వక్ఫ్ చ్ అయిన గణప బాలకృష్ణారెడ్డి తండ్రి ఇంట విందారగిం చడంలో మర్మమేమైనా వుంటేమో తెలి యదు. పైగా దీనికి తె.దే. సర్పంచులు కాని, మంత్రివెంట వుండిన ధనెంకుల నరసింహమూర్తి నాయకులుకాని హాజరు కాలేదు. ఇదికూడా విశేషమనుకుంటే విశేషమే!

విడవలూరులో కరణం గారు పమిరా సీసు భవనాన్ని ప్రారంభించారు. జి. ప. చేర్మన్ బాలచెన్నయ్య, రక్షిత నీటి పథకం మంజూరు చేస్తున్నట్లు ప్రక టించారు.

○ ○ ○

రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీని వాసులురెడ్డి 8 వతేదీతో మొదలుపెట్టి 8 తేదీ వరకు రోజూ కొక్క సమితి లెక్కన జిల్లా అంతటా తిరిగివెళ్ళారు. అయన కార్యక్రమం వివరాలు ప్రక టించడం స్వాగతం దృష్ట్యా అవసర మైనా వంగతమైనదండి కాని, వాటిని సేక రించడం ఇంకా కష్టతరంగా వుంది. మంత్రిగారు పత్రికల వారిని పిలవరు; కామగా వార్తలు పంపరు.



4 వతేది బుచ్చిరెడ్డిపాళెంలో కమ్యూనిటీహాలు ప్రారంభోత్సవ సందర్భం ఎదురుగా మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జి. ప. చేర్మన్ బాలచెన్నయ్య, జాయింట్ కలెక్టర్ దయానాధ్, సమితి అధ్యక్షుడు సామంతు సుబ్బారెడ్డి, ఎం. పి. బెజవాడ పాపిరెడ్డి ఎం. గంగాధరం, జి. ప. ఉపాధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి.

నిర్జీవంగా జరిగిన జి. ప. సమావేశం

జిల్లాపరిషత్ సమావేశాలు రానురాను నిర్జీవంగా తయారౌతున్నాయి; నిరుప యోగమైపోతున్నాయి. జిల్లా ను పత మతం చేస్తున్న అనేకానేక సమస్యలపై గాని, కుంటుతూ నడుస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపైగాని చర్చ జరిపి, పరి ష్కారం అన్వేషించడానికి సమావేశాన్ని సాధనంగా వాడుకుందామన్న సంకల్పం సభ్యులలో కల్పించడంలేదు; వారికి పరి స్థితి నివేదిస్తామన్న ఆలోచన అధికారు లకులేదు. మందిరంలో కొలువుదీరడం, ఒకటి రెండు సమస్యలపై సుదీర్ఘంగా, అందరి ఓపిక నశించేటట్లు సాగదీసి చర్చించడం-ఆకలి కావడంతో అజెండా నంతటినీ ఒక్కపెట్టున ఆమోదించి చక్కాలేచిపోవడం, ఇదొక తంతైపో యింది.

8 వతేది జరిగిన జి. ప. సమావేశం కూడా ఇందుకు భిన్నంకాదు. ఒక్క హాస్టల్‌సీట్ల విషయంలో దాదాపు గంటకు పైగా చర్చ జరిగింది: వినాయక కావలి డివిజన్‌లో ప్రతి హాస్టల్‌కు నిర్ణీత గ్రామాలనుంచి విద్యార్థులను ఎంపిక చేయాలనే నిబంధన విధించడం అన్యాయ మని ఉదయగిరి నారాయణరెడ్డి చెప్పగానే, అధికారులు అది తప్పని సప్పుకొని చెంపలేసుకుని నిబంధన రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ తర్వాతకూడా ప్రతి సభ్యుడు దానిపై మాట్లాడడంతో గంట సమయం వృధా అయిపోయింది. అన్ని అంశాల గతి అంతే!

అధికారుల ధోరణికూడా అట్నే వుంది. విద్యుచ్ఛక్తికి సంబంధించి, సభ్యుల సందర్శన లేస్తుంటే, సమాధానా లివ్వడానికి ఎస్ ఇ గారు లేరు. నెల్లూరు దివిలనలింబసీరు, రాపూరు సబ్‌స్టేషన్ గురించి ఏమిచెప్పగలరు?

ఆత్మకూరు విద్యుత్‌లో సహకార సంఘాన్ని తెంకొచ్చినాకూడా కొత్త కనెక్షన్లు ఇవ్వడంలో తీవ్రజాప్యం జరుగు తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామి రెడ్డి విమర్శించారు. ఆత్మకూరు విద్యుత్ సంస్థ నిర్వాహణ గ్రామాలలో అలజడి కల్గిస్తూంది; రైతులకు తలనొప్పిగా మారుతూంది. దీని నిర్వాహణ కేవలం అధికారులపరం కాకుండా, ప్రజాప్రతి నిధులకుకూడా భాగం వుండేటట్లు చేస్తే కొంతమేలు జరుగవచ్చు: సుందరరామ రెడ్డి ఈ విషయం ఇక్కడ ప్రస్తా వించడం కాకుండా, రాజధానిలో గట్టి ప్రయత్నంచేస్తే ప్రయోజనం.

తుఫాను నిధులపై సమగ్ర చర్చ జరిగింది సభలో; గత ఏడాది తుఫాను నష్టాల క్రింద ప్రభుత్వం 52 లక్షల రూపాయలిస్తే అందులో కేవలం 75 వేలే వెచ్చించారని కో-ఆప్టెడ్ సభ్యుడు చిగురు పాటి మాల్యాద్రి చెప్పారు. మళ్ళీ వాన లొస్తున్నా పనులెందుకు పూర్తికాలేదని, ఎమ్మెల్యే శ్రీ కె వి. సుబ్బారెడ్డి లదా యించి అడిగినా అధికారుల నుంచి సమాధానం రాలేదు. ఈ అలక్ష్యంవల్ల నిధులు మురిగిపోతున్నాయని అయన హెచ్చరిస్తే, మంత్రి శ్రీనివాసులురెడ్డి జోక్యం చేసుకుని, ఇంత జాప్యానికి కారణం చెప్పమని అధికారులను నిల దీశారు. అప్పటికీ వారి నోట మాట వెలి వడలేదు. అప్పటికి మౌనమేసమాధానం.

చెరువులను చేస్తున్న రిపేర్లు అసల తవకగా వుంటున్నాయని ప్రతి ఏడాది ఒకే చెరువుకు రిపేరు చేయిస్తూపోవడం వస్తుందని, అధికారులు కనీసం ఒక్క సంవత్సరమైనా చెరువు తెగకుండా నిర్వ ట్లు గ్యారంటీ ఇస్తే బాగుంటుందని —కొరవ శివ రెడ్డి

జమీన్‌రైతు

గవర్నర్ విమర్శ

ఎన్. టి. ఆర్. ప్రభుత్వంపై గవర్నర్ డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ చేసిన విమర్శలు రాజకీయ మేధావివర్గాలలో తీవ్ర సంచలనం కలిగిస్తున్నాయి. అసలే అలజడిగా వున్న గవర్నర్ల వ్యవస్థ మనుగడ, వదవి విషయం దీనితో మరింత వరాకాష్టకు చేరుకునే ప్రమాదం వుంది.

గతవారం ఢిల్లీలో జరిగిన గవర్నర్ల సమావేశంలో శ్రీ శర్మ రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారట. ఎన్. టి. ఆర్. కేంద్ర రాష్ట్ర సంబంధాలపై సర్కారియా కమీషన్‌కు ఇచ్చిన వివతిపత్రం, రాజకీయ స్వార్థంతో చేసిందేనని డాక్టర్ శర్మ విమర్శించారట. ప్రజాస్వామ్యం గురించే మాట్లాడే ప్రాంతీయపార్టీలు, తాము పంచాయితీ, మున్సిపాలిటీలకు ఎంతమాత్రం స్వేచ్ఛ ఇస్తున్నారో ఆత్మవరిశీలన చేసుకోవాలని వ్యాఖ్యానించారట. జిల్లా పరిషత్‌లను చెండవలసిన ప్రజాతీర్పుని రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని జిల్లాపరిషత్‌లను చేసిన కేంద్రమే ఎదురిస్తే తప్ప వరిస్థితి మెరుగుకాదనే అభిప్రాయం వేస్తున్నారట. ఐ. ఏ. ఎస్. అధికార్లపై రాష్ట్రప్రభుత్వం వత్తిడిని ప్రస్తావించారట.

డాక్టర్ శర్మ మాటలు అవాస్తవాలేమీ కావుకాని గవర్నర్ హోదాలో ప్రభుత్వంపై ఇంతటి తీవ్ర విమర్శ చేయడమే విశేషంగా కన్పిస్తోంది. గవర్నర్లు రాజకీయ వివాదాలలోకి నేరుగా దిగటం సాంప్రదాయంకాదు.

గవర్నరు నిష్పక్షపాతంగా వుండాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నది కాని దురదృష్టవశాత్తు పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్‌లలో కొంతకాలంగా గవర్నర్లు సాధారణ రాజకీయ నాయకులవలె వివాదాలకు, ప్రభుత్వంతో ఘర్షణకు దిగుతున్నారు. ప్రతిపక్షాలు ఈ వ్యవస్థను రద్దుచేయాలనే ఉద్యమం మొదలుపెట్టిందికూడా ఇక్కడే. ఇప్పుడు శంకరదయాళ్‌శర్మ చేసిన విమర్శలు, అసలే అంతంత మాత్రంగా వున్న గవర్నరు, ముఖ్యమంత్రి సంబంధాలను మరింత దిగజార్చగలవనడంలో సందేహంలేదు. ఇది చాలా దురదృష్టకర పరిణామం.

రాజ్యాంగరీత్యా ఏర్పడిన ఈ వ్యవస్థ ఇట్లా బజారుపాలు కావడం మంచిదికాదు. రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ ఇది దృష్టిలోపెట్టుకునే మొన్నటి సమావేశంలో గవర్నరుకు మార్గదర్శకసూత్రాలు రూపొందించాలని సూచించారు. ప్రభుత్వంలోనూ, ప్రతిపక్షంలోనూ పెద్దలు, మేధావులను రాజ్యాంగ నిపుణులను సంప్రదించి, గవర్నర్ల అధికారాలకు పరిమితులను స్పష్టంగా సందేహాలకు తావులేకుండా నిర్వచించడం బాగుంటుంది. ఇది ఎంతత్వరగా జరిగితే అంత మేలు.

కేంద్ర ప్రభుత్వంకూడా, పార్టీకోసం పనికట్టుగా తయారైన వారిని, ప్రజాజీవితంలో అపఖ్యాతిపాలైన నాయకులను పునరావాసం కల్పించడం కాకుండా, నిష్పక్షపాతంగా, చరిత్రకలిగి ఏదోఒక రంగంలో ఉన్నతస్థానంలో వున్న వారినే గవర్నర్లుగా నియమించడం మంచిది.

జి. వి. ఆర్. కళాశాల పేరు సంచార కళాశాలగా మారిస్తే..?

సంచార గ్రంథాలయాలు సంచార వ్యాయస్థానాలు, సంచార ఆస్పత్రులు మామూలుకాని, సంచార కళాశాలను దర్శించేభాగ్యంమాత్రం ఒక్కనెల్లూరుకే కల్గింది. దర్గామిట్టలోని జి. వి. ఆర్. రెడ్డి జూనియర్ కాలేజీకి సంచార కళాశాలగా పేరుమార్చితే బాగుంటుందేమో:

1982లో ఈ కాలేజిని ఏసి నగర్‌లో వరాయివంచని నెలకొల్పారు. ఏడాది తిరగకముందే వారు తరిమేశారు. అనర్థకంగా దర్గామిట్టలోని ఒక గోడౌన్‌లో తలదాచుకున్నారు. అయితే వారుకూడా అక్కడినుంచి ఖాళీ చేయమని ఒత్తిడి చేసినా నిష్క్రమించకపోవడంతో, ఆ గోడౌను యజమానులే కాలేజి బోర్డు పీకిపారేసి 'వంశీ కృష్ణా ప్రెస్' అనే బోర్డు తగిలించారు. మొత్తంమీద ఎంతకాలం చూచినా కాలేజి బంధువులతో ఇంకా అక్కడే ఒక చిన్న గోడౌన్ వంటి గదిలో ఇరుక్కొని వున్నారు. ఏక్షణంలోనైనా వారు కాలేజిని వీధిలోకి విసిరేసే అవకాశం వుంది.

ఇంత జరుగుతున్నా కాలేజి యాజమాన్యానికి ఇప్పటికీ బుద్ధివచ్చినట్లులేదు. మళ్ళీ మరొక దానిగింటికోసం అన్వేషిస్తున్నారు అదీ నగర పొలిమేర్లలో: శాశ్వతనివాసం ఏర్పరచుకుందామన్న ఆలోచనకాని, ప్రయత్నంకాని అసలు చేస్తున్నట్లులేదు.

పరిస్థితి ఇట్లనేవుంటే, అసలీకాలేజి వుంటుందా! వుంటే ఎక్కడ- దర్గామిట్టలోనా, బాలాజీనగర్‌లోనా, రంగనాయకుల పేటలోనా? అన్న సందేహం కల్గుతుంది.

కొత్త కాలేజిలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చేటప్పుడు, కనీసం భవనం వంటి ప్రాథమిక వసతులైనా వున్నాయో, లేదో చూడకుండా ఎందుకు అనుమతించిందో అర్థంకాదు. ఇప్పుడు కాలేజి చదువూ తెలియక, చదువు మధ్యలో మానుకుంటున్న తల్లిదండ్రులు కరువెరుగుతుంచి వచ్చే

తపాలుకూడా తిరిగిపోతూందట.

ఇప్పటికైనా కాలేజి యాజమాన్యం, వదాన్యుల సహకారంతో ఏదైనా శాశ్వత భవన వసతి సమకూర్చుకోవడమో, లేదా కాలేజిని మూసివేసి విద్యార్థులను రక్షించడమో చేయాలి, పూటకొక్క ఇంటికి, పిల్లిపురుళ్ళు మార్చినట్లు మార్చుతూపోతే ఎవరికి సరుపుకాదు.

నెల్లూరు -వాకాటి వినకృష్ణయ్య

ఫలించని నిర్ణయం కాలేజి సర్వీస్‌కమీషన్

ప్రైవేటు కాలేజి లెక్చరర్ల నియామకానికి ప్రత్యేక సర్వీసుకమీషన్ నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు కొంతకాలంతో కూడుకున్నది. ఈ ఆర్డినెన్సు అమలుకాకుండా, కాలేజి యాజమాన్యాలు కోర్టుద్వారా విరోధించే అవకాశం వుంది.

ఈ పరిస్థితులలో ప్రభుత్వానికి మిగిలింది మూడేమూడు మార్గాలు. ప్రైవేటు యాజమాన్యంలో కాలేజీలు నడిచే విధానాన్ని కొనసాగించడమే ప్రభుత్వవుద్దేశ్యమైతే, ప్రస్తుత వద్ధతిలోనే లెక్చరర్ల నియామకం జేసేందుకు వారి వనమతించాలి. లేదా 'లెక్చరర్ల బ్యాంకులు' లేదా 'లెక్చరర్ల పూల్స్' వంటివి నెలకొల్పి, వాటినుంచే నియామకాలు జరపాలని నిర్దేశిస్తూ మరొక ఆర్డినెన్సు జారీ చేయాలి. సమగ్ర విద్యాప్రమాణాల ఉన్నత కాలేజిలకూ ఒకే పద్ధతి ఏర్పడడానికి ఇది దోహదంచేస్తుంది. లెక్చరర్‌గా వుండ తలచుకున్న విద్యావంతులకు ప్రతిభా పరీక్షలు పెట్టడంద్వారా లెక్చరర్ల బ్యాంకులు నెలకొల్పవచ్చు.

ఈ రెండువద్ధతులు అమలుచేయకుంటే ప్రభుత్వం, ప్రైవేటు యాజమాన్యంలో కాలేజీలు పెట్టడాన్ని నిషేధించి వున్న కాలేజీలన్నింటినీ కూడా స్వాధీనం చేసుకోవాలి.

అంతేకాని, తగిన ప్రాతిపదిక ఆలోచనలేకుండా సర్వీసుకమిషన్ నియమించడం వ్యర్థం: అది ఫలించదు.

నెల్లూరు —రామసుబ్రహ్మణ్యం. ప్రధాన కార్యదర్శి. ఎయిడెడ్ కాలేజి ఎడ్యుకేటర్స్ ఫోరం.

-తరువాయి 11వ పేజీలో

ప్రకటన

నెల్లూరు టౌన్ హరనాథపురం డోర్ నెం. 14/57 కాపురస్తుడను సోమవరపు వెంకటరెడ్డి తెలియజేయడమేమనగా నేను, నా భార్య సోమవరపు సుభద్రమ్మ ఒకే కుటుంబముగా అదే ఇంటిలో వుంటున్నాము. స్వయం కృషితో సంపాదించిన స్థిరాస్తియగు సదరు 14/57 మిద్దె ఇల్లు వగైరాలు వరిస్థితులవలవరించి నా భార్యయగు సుభద్రమ్మ పేరుతో నా స్వాధీనాను భవములో వుంటూయున్నది.

మా వయస్సును బట్టియు్ను కాలపరిస్థితులనుబట్టి సదరు ఆస్తి అయివేజీలు సద్వినియోగము చేయుట యుక్తముగ తలచి అవసరమగు పత్రములు నేను కోరినపుడు నాతోపాటు సంతకము చేయుటకు, చట్టరీత్యా రిజిస్ట్రేషను వగైరాల సందర్భములో హాజరగుటకు నా భార్య సుభద్రమ్మ ఒప్పుకొని ఆ మేరకు నేను కోరిన విధముగా 11-6-84 తేదిన ఒక ఒడంబడిక పత్రం వ్రాయించి అందులో చేవ్రాలుచేసి ఇచ్చియున్నది.

నాపై ద్వేషం అసూయకలిగిన కొందరు నాకు ఇబ్బందులు కల్గించవలెననే దురుద్దేశముతో నాకు, నా భార్యకు మనస్పర్థలు కల్పించి సదరు ఆస్తిని పరాధీనము చేయుటలెనని ఆమె పేరుతో పరాధీన పత్రములు వ్రాయించ ఒప్పించుచున్నట్లు తెలియుచున్నది. సదరు ఒడంబడిక పత్రమునకు విరుద్ధముగా వ్యవహరించుటకు నా భార్య సోమవరపు సుభద్రమ్మకు ఎలాంటి హక్కులేదు. అట్లు ఎవరైన ఆమెవద్ద పరాధీన పత్రములు వ్రాయించుకొన్నను అవి చెల్లనేరవు. చట్టరీత్యా నేను జరుపబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు అట్టివారు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

హరనాథపురం, 11-7-85.   -సోమవరపు వెంకటరెడ్డి

జమీన్‌ రైతు

12-7-35 సంచికనుండి

రెడ్డిగారి కొప్పులు అరక్షితంగా పరం ప్రకటించలేగరు; రెడ్డిగారి కుటుంబ పెత్తనంక్రింద ఉండే జుచ్చి దేవాలయం, రామతీర్థం దేవాలయం ఆస్తు క్రింద నుండి మినహాయించారట: తీసివేసే పరోపకారమంటూ కోవూరు దేవాలయాలకుగూడ ప్రయత్నాలు జరుగుచున్నవట. "నూరు తిట్లు ఒక గుమ్మడిదబ్బను మార్తెనా" అన్నారు పెద్దలు. చదువులేని ఓటర్లు ఎన్నాళ్ళకు తెలుసుకుంటారో?

○ ○ ○

వెంకటగిరివారి చర్యలకు తండ్లు కాస్త ఉండవా? రిమీషణ ఇచ్చిన వద్దుల టోలూరు కాయాకాలో తకీదుల్లో ఉదహరిస్తుంటే వెంకటగిరి కాలూకాలో ఉదహరించక విలిపిపెడుతున్నారు ఈలాగిలిపిశే అవసరమొచ్చినపుడు రైతుంపై దావాచేయడానికి వవికివస్తుంది. ఇది కలెక్టరుద్యోగం చేసిన దివానుగారుండే పైంలో జరిగే న్యాయపత్య.

○ ○ ○

శ్రీ వెంకటగిరి కుమారరాజాగారు -నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు.

50 ఏళ్ల క్రితం ఈవారం

తమరు నెల్లూరు జిల్లా బోర్డు అధ్యక్షులయి అయిదు సత్సరములు అయినదిగదా, ఎన్నాళయినా బోర్డు క్రిందనుండే ఆస్పత్రులను, పాఠశాలలన్నిటినీ ఒకమారైనా దర్శించారా? వత్యత్వ అధ్యక్షస్థానాలను కాపాడుకోవడానికి ఎంతో ప్రయాస మీద మీటింగులకు హాజరవుతుంటే, తీరిక, ఓపిక ఎక్కడొస్తుందిలెండి. ఈలా జస్టీసుపార్టీ నాయకులనిపించుకొనేవారే చేస్తే, జస్టీసుపార్టీకి కళంకము రాదంటారా?

-జస్టీసు అభిమాని

○ ○ ○

పెన్నానది తీరాల

ఎన్నికల కోలాహలం అయిందాక రైతు రైతనే వినబడ్డాయి ఏ మూలజూసినా ప్రకాశంపంతులుగారి దగ్గర్నుంచీ రైతువక్షకి రావటం ఆరంభించారు. ఎన్నికలైనాయి. తిర్గి రైతన్నలేరు. చివరకి ఆ "రైతు తంగన్నా" ఈ రైతు శేతయారయ్యారు. కాంగ్రెస్‌మీద ప్రజలకి నమ్మకం వుండమంటే ఏలా వుంటుంది, రైతులను బాధించి నంతవరకు కాంగ్రెస్ వారు చేసినసేవ ఏమైనావుందా? రైతులు కృష్ణనుండి పోకుండావుండాలంటే ఎప్పుడూ ఎన్నికలుండాలికాబోలు.

చెంబేడు హైస్కూలు మూసేస్తేమేలు!

గూడూరు తాలూకా చెంబేడు జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు గోడుగోడు మంటున్నారు. తమ స్కూలులో చదువు చెప్పే అయ్యవార్లు లేరని, పదవ తరగతిలో అందరు విద్యార్థులు ఫెయిలయ్యారని [illegible] గోలచేస్తున్నారు.

184 మంది విద్యార్థులున్న ఈ హైస్కూలులో 8, 9, 10 తరగతులకు కేవలం ఇద్దరే టీచర్లున్నారట. వారు కూడా హిందీ, తెలుగు పండిట్లు. లెక్కలు, సైన్సు, సోషల్ వంటి సబ్జక్టులు చెప్పడానికి అయ్యవార్లు నియమించమని మూడేళ్ళనుండి తల్లిదండ్రులు [illegible] విన్నపాలు చేసుకున్నారట. చివరకు హైకోర్టు [illegible] చేత కూడా ఒక ఆదేశం ఇప్పించారట. అయినా ప్రయోజనం లేకపోయింది.

[illegible] ఒకసారి [illegible] గారు చెంబేడు వచ్చేసి, స్కూలు కమిటీకి ఒక [illegible] దండిగా [illegible]. ఆ రేయింబవళ్లు స్కూలు ఈ గ్రామస్తులే [illegible]

అయ్యవార్లు లేక పదవ తరగతి పరీక్షల్లో విధ్యార్థులందరూ ఫెయిలయ్యారట

ఒక రూం భవనం కట్టి, అయ్యవార్లను వారే పెడితే, వారికక్కడనుంచి జీతాలిస్తే అప్పుడు చూస్తాం నియామకాల సంగతి అని చెప్పారట. ఇదివరకు కమిటీవారు వారికి ఒక షరతు పెట్టారట. అయ్యవార్లను ముందు నియమిస్తే తర్వాత భవనం కడతామని.

పిల్లలు చదువుకునేదెట్లా అని [illegible] తల్లిదండ్రులు పిల్లలను వేరే ఊర్ల స్కూళ్ళకు పంపిస్తున్నారు. పదవ తరగతి పరీక్షలో అందరూ ఫెయిలయ్యారని విద్యార్థులు ఏడుస్తున్నారు. తమ స్కూలుకి అయ్యవార్లనైనా వేయాలి లేదా టి.సి. ఇచ్చి తమకు ఇంకొక స్కూలులో చేరే అవకాశం కల్పించాలని వీరు కోరుతున్నారు. అయితే అమ్మ పెట్టదు, అడుక్కుతిననివ్వదు అన్న సామెతగావుంది అధికార్ల ధోరణి.

అధికార్ల ఉదాసీనత, టి.సి. ఇవ్వని పాలకుల వంచనమంతా విద్యార్థుల జీవితాలు బలికావడం ఘోరమైన నేరం. తక్షణం ఆ స్కూలులో టీచర్లను నియమించండి. లేదంటే స్కూలేమూసి వేసి పుణ్యంకట్టుకోండి.

తెలుగుగంగ త్రవ్వకంలో విద్యార్థులు

షోగ్గా పుస్తకాలు పట్టుకుని తిరిగే చేతులతో పార పలుగులు పెట్టి పనిచేయించడం అషామాషీకాదు. అయితే రాముని వారధికి ఉడుత చేయూతలాగా, తెలుగుగంగ నిర్మాణంలో తమవంతు శక్తిని వినియోగించడానికి, విద్యానగర్ కాలేజి విద్యార్థులు పనులు ప్రారంభించారు.

ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో,

జిల్లావార్తలు

నాయుడుపేట తాలూకా, అరిమేనిపాడు దగ్గర తెలుగుగంగ కాల్వకు త్రవ్వకం పనిని చేపట్టారు వీరు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం. వి. నారాయణరావు ప్రారంభం చేశారు, గ్రామ మాజీ మునసబు శ్రీ ఎస్. భగవన్ నారాయణ అధ్యక్షత వహించారు. కాలేజి ఎన్ ఎస్ ఎస్ ఉపాధికారి డాక్టర్ [illegible], ప్రిన్సిపాల్, విద్యార్థులు శ్రీ పి. రామమూర్తి, యు. గోపాల్ తదితరులు మాట్లాడారు. శ్రీ [illegible] రామచంద్రారెడ్డి స్వాగతం, శ్రీ ఎం. [illegible] మూర్తి వందన సమర్పణ చెప్పారు.

గుంపర్లపాడు హాస్టల్

ఆత్మకూరు తాలూకా, గుంపర్లపాడు బి. సి. హాస్టల్ వార్డెన్ విద్యార్థులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, పప్పులు, గుడ్లు అసలు ఇవ్వటంలేదని ఒక ఫిర్యాదు అందింది. అధికారులు విచారించడం మంచిది.

నాయుడుపేట వృత్తివిద్య

నాయుడుపేట జిల్లాపరిషత్ హైస్కూలులో ఈ ఏడాది నుంచి వృత్తి విద్య ప్రవేశపెడుతున్నారు. కోళ్ళ పెంపకం, ప్రింటింగు వ్యవసాయ పనిముట్ల రిపేర్లు తదితర వృత్తులలో శిక్షణ ఇస్తారని హెడ్మాష్టరు శ్రీ ఆర్ వి జి కృష్ణమూర్తి తెలియజేస్తున్నారు.

ఆత్మకూరు గ్రామాలకు కరెంట్

ఆత్మకూరు తాలూకాలోని 67 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టరు సుందర రామరెడ్డి ఒక పథకం సిద్ధంచేశారు, దీనికి ఎలక్ట్రిసిటీ బోర్డు ఆమోదం కూడా లభించిందట.

వీటిలో 37 గ్రామాలకు స్తంభాలు వరికరాలు [illegible], అయితే పని జరగడంలేదని, ఆత్మకూరు సమితి అధికారుల అలసత్వమే ఇందుకు కారణమని ఎమ్మెల్యే ఆరోపిస్తున్నారు. సంస్థ అధికారులు కలెక్టరుకే బాధ్యమని సాకులు చెప్తున్నారట. మధ్యలో గ్రామాలు నలిగిపోతున్నాయి.

గూడూరు విద్యార్థులసమ్మె

గూడూరు టౌనులోని హైస్కూళ్ళు, కాలేజీల విద్యార్థులు 4 తేది సమ్మె చేశారు. కాలేజీ ఫీజు, పుస్తకాలధరలు తగ్గించాలని, హాస్టలు ఛార్జీలు పెంచరాదని, పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల్లో మార్కులు [illegible] వీరు కోరారు.

—కాలం 11వ పేజీలో

నెల్లూరు గుచ్చెత్తులు

విలేఖరులు

'కాంగ్రెసుకు జీవంపోసింది జనార్దనరెడ్డే'

నెల్లూరుజిల్లాలో కాంగ్రెసు జనార్దన రెడ్డి నాయకత్వాన్ని [illegible] సవాలేస్తామని అనడం అర్థంకాదు, ఎమ్మెల్యే శ్రీ కె వి. సుబ్బారెడ్డి స్పష్టంగా చెప్పారు. 5 తేది హైదరాబాదులో జరిగిన అర్థాంతం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, నెల్లూరు జిల్లాలో 1983 లో కాంగ్రెసు దెబ్బతిన్నది. అయితే ఆ తర్వాత జనార్దన రెడ్డి కాంగ్రెసు వారంలోని నైరాశ్యాన్ని పోగొట్టారు. పంచాయితీ ఎన్నికల ద్వారా, తరువాత కార్యకర్తలందరికి, బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షుల ఎన్నికలు జరపడంద్వారా, అన్నిటికిమించి ఏతెలుగు అంతరించిన కాంగ్రెసు భవనం నిర్మాణం ద్వారా జిల్లాలో కాంగ్రెసుపార్టీకి జీవం పోశారని అన్నారు. ఆయనకృషివల్లనే, కార్యకర్తలను ఐకమత్యంగా చేయడం వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి మంచి స్థానాలు లభించాయని, అందువల్ల కాబట్టి జిల్లాలో జనార్దనరెడ్డి నాయకత్వం క్రిందనే పనిచేస్తామని స్పష్టంగా చెప్పారు.

జిల్లాలో కాంగ్రెస్ వారందరూ సుబ్బారెడ్డి మాటలంపాతంలోని వాస్తవాన్ని అవగతం చేసుకోగలిగితే, జిల్లాలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే.

జనార్దనరెడ్డి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎల్. జనార్దనరెడ్డి 14 తేది మద్రాసు వెళ్ళారు; 15 తేది లక్నౌ ప్రయాణమై వెళ్ళి తిరిగి 16 తేది ఉదయం నెల్లూరు వస్తారు.

కలెక్టర్

నెల్లూరుకు క్రొత్త కలెక్టర్‌గా నియమితులైన శ్రీ వ వ్యర్ రావడంలేదని. ఆయన స్థానంలో శ్రీ సత్యనారాయణ నియమింపబడినారని విశ్వసనీయంగా తెలిసింది. ఉత్తర్వులింకా రాలేదు.

కిలో బంగారం దొరికింది

నెల్లూరు సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు అటీవల ఇద్దరు వ్యక్తులనుంచి దాదాపు కిలో దొంగబంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరూ నెల్లూరు బస్టాండులోనే దొరికారట.

8 తేది ఉదయం బస్టాండులో సందేహాస్పదంగా కన్పించిన ఒక వ్యక్తిని నిలిపి సోదాచేస్తే 670. 800 గ్రాముల బంగారు బయటపడిందట. దీని విలువ లక్ష 35 వేలా 500 లట.

ఆతన్ని కస్టడీకి తీసుకున్న ఈ వ్యక్తులని అధికారులు అరెస్టుచేశారు.

అంతకుక్రితం అదే బస్టాండులో 121.250 గ్రాముల బంగారు తీసుకుని వెళుతున్న ఇంకొక వ్యక్తిని పట్టుకొని, స్వాధీనంచేసుకున్నారు. దీని విలువ 28 వేలా 280 రూపాయలట. ఎక్సైజ్ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ బి. ఎల్. పవార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీచరు సతీమణిపై అత్యాచార యత్నం

వెంకటగిరి తాలూకా గంగవల్లెలో ఒక గురువర్యుని పెళ్ళాంపై అత్యాచారం చేయబోయిన కొంతమంది దుర్మార్గులు. 7 తేదిరాత్రి జరిగింది దారుణం.

ఎల్. కుమారస్వామి అనే ఉపాధ్యాయుడు 7 తేది రాత్రి [illegible] వెళ్ళారట. అది కనిపెట్టి చింతల కోటేశ్వరరావు అనే వరసనున్న మరొక వంగుర్ని తోడుతీసుకుని, అయ్యవారి ఇల్లు చుట్టుముట్టి, ఆయన భార్య బుజ్జమ్మపై అత్యాచార యత్నం చేశారట.

అదృష్టవశాత్తు బ్యూషకోసమని వచ్చి, ఆ ఇంట్లోనే నిద్రపోతున్న పిల్లలు కొంతమంది బిగ్గరగా కేకలు వేయడంతో గ్రామస్తులు గుమిగూడి, వారిని తరిమివేశారట. మరుసటి రోజు అయ్యవారువచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేయబోయేసరికి, ఆ గ్రామస్తులే అతడ్ని నివారించి, చంపుతామని బెదిరించారట. అతను రెండురోజులు లోలోపలే మదన పడి, చివరకు తెగించి 10 తేది పోలీసులకు ఫిర్యాదుచేశాడట.

అప్పటినుంచి, పాపమీ బడిపంతులును గ్రామస్తులు వేధిస్తున్నారని, హింసలపాల్జేస్తున్నారని తెలిసింది. ఎస్ పి గారు జోక్యం చేసుకుని అతనికి రక్షణ కల్పించడం అవసరం.

దినపత్రిక నిల్చిపోయింది

యాంత్రిక పరమైన ఇబ్బందులు విద్యుచ్ఛక్తి కొరత కలిగినందుకు జమీన్‌రైతు దినపత్రిక ప్రచురణను 9 తేది నుంచి నిలిపివేయడం జరిగింది, పాఠకులు, ప్రకటన కర్తలు గమనించ మనవి.

ఇండియన్ బ్యాంకుకు రెండు అవార్డులు

ఎప్పుడూ అప్పులివ్వడం తప్ప, ఆదాయం పెంచిపెట్టేకవనదరు నెల్లూరు ఇండియన్ బ్యాంకు మేనేజర్ శ్రీ శర్మ తాపీ తన బ్రాంచికి రెండు అవార్డులు సాధించారు.

ఉత్తమ నిర్వహణ, డిపాజిట్ల సేకరణలో అత్యుత్తమతకో ఆంధ్రప్రదేశ్ అంతటిలోకి నెల్లూరు బ్రాంచి ప్రథమ స్థానం సంపాదించినందుకు, యాజమాన్యం శ్రీ శర్మకు రెండు షీల్డులు బహూకరించింది. గత నెల హైదరాబాదులో ఈ అవార్డులందుకొని వచ్చారాయన.

ఈ సందర్భంగా ఆయనని జిల్లా చారిటీ లయన్సు 10 తేది నెల్లూరులో సత్కరించారు. ఆర్. డి. ఓ., డాక్టర్ ఎస్. నాగేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ ప్రసాద్, జి. ఎన్. ఐ. శ్రీ షేక్ మౌలాలి తదితరులు మాట్లాడారు.



సహస్ర మాసం జరిపి వై. బి రెడ్డిని సత్కరిస్తున్న డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి

సహస్ర మాసజీవి వై. బి. రెడ్డి

సహస్రమాసాల సార్థకమైన వయస్సు పూర్తి చేసుకున్న శ్రీ వై. బి. రెడ్డిని ఇటీవల టౌన్‌హాల్‌లో, ఘనంగా సన్మానించారు, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి సభ అధ్యక్షత వహించారు. మద్రాసు పెద్ది

—తరువాయి 8వ పేజీలో

పాత నటుల పొరపాట్లు ఎందరు కొత్త నటులకు జీవం పోశాయో!

మా మద్రాసు ప్రతినిధి

ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న ఒక హీరోను బుక్ చేయడానికి ఒక నిర్మాత వెళ్ళారు. "నువ్వా లేకుంటా? లేదు పెంచేదు" అని హీరోకి సంహోదర్యారు చుట్టూ వున్న వందిమాగధులు. పాపం! ఆ హీరో వాళ్ళమాటలు నమ్మి అట్లాగే ఎక్కువ పారితోషకం అడిగాడు. నిర్మాత గుర్తాంతరపోయాడు. "మళ్ళీ వస్తా" అంటూ చెక్కేశాడు. ఇంకో చోట హీరోను బుక్ చేసేశాడు. అది తెలిసి మొదటి హీరో ఎంతగానో బాధపడిపోయాడు. చేతులు కాలినతర్వాత ఆకులు పట్టుకుని ఏం ప్రయోజనం? గతంలో కూడా ఇట్లాగే ఒకరు నిరాకరించడంవల్ల మరొకరు లబ్ధిపొందిన సంఘటనలు ఎన్నో వున్నాయి.

"జంజీర్" హిందీ చిత్ర కథను సలీమ్-జావేద్‌లు తయారు చేశాక స్క్రిప్టును ధర్మేంద్రకు వినిపించారు. అతగాడు "ఇన్‌స్పెక్టర్ సినిమా హీరో అవడమేమిటి?" అని నిరుత్సాహపరిచాడు. ఆ స్క్రిప్టును దిలీప్‌కుమార్, జితేంద్ర, దేవానంద్ తిరస్కరించారు. చివరికది దర్శకనిర్మాత ప్రకాష్ మెహ్రా చేతుల్లోపడింది. ఆయన చదివి వెంటనే రాజ్‌కుమార్‌ను కలుసుకొని కథ వినిపించాడు. "అద్భుతంగా వుంది. నేను ఏక్ట్ చేస్తాను. కాని, మద్రాసు డైరెక్ట్ చేస్తే బాగుండదు" అన్నాడు రాజ్‌కుమార్. ఆ తర్వాత సినిమారంగంలో కాలూనడానికి ప్రయత్నిస్తున్న అమితాబ్ బచ్చన్ మీద పడింది ప్రకాష్ మెహ్రా దృష్టి. ఆ చిత్రంతో అమితాబ్ బచ్చన్ అగ్రశ్రేణి నటుల జాబితాలో చేరిపోయి, దరి తను దృష్టి చాడు.

"షోలే" లో గబ్బర్‌సింగ్ పాత్రను డేనీ చేత వేయించాలనుకున్నారు రమేష్ సిప్పీ. కాని, అదేసమయానికి ఫిరోజ్‌ఖాన్ చిత్రం 'ధర్మాత్మ' లో బుక్ అయిన సందున కాల్‌షీట్లు సర్దలేకపోయాడు డేనీ. చివరికా పాత్ర అమ్జద్‌ఖాన్‌కు దక్కింది. దాంతో విఖ్యాతుడైపోయాడు.

"దీవార్" చిత్రం [illegible] రావి. వెంటనే [illegible] యాష్‌చోప్రా శిష్యుగా రాజేష్‌ఖన్నా దగ్గరికి వెళ్ళారు. కాని, రాజేష్‌ఖన్నాకు అప్పటికి ఆ కథ యితరుల ద్వయంతో ఏదో గొడవ వచ్చి వుండుట వేరే విషయం ఏదైనావుంటే తను నటిస్తానన్నాడు. చివరికా వేషానికి అమితాబ్ బచ్చన్ బుక్ అయ్యాడు.

"సప్నోంకా సౌదాగర్" చిత్రంలో రాజ్‌కపూర్ సరసన వైజయంతిమాలను బుక్ చేయాలనుకున్నాడు నిర్మాత సి. అనంతస్వామి. ఇంతలో రాజ్‌కపూర్ పర్సనల్ డాక్టర్ బాలి ప్రేమలోపడి, వివాహమాడింది వైజయంతిమాల. అందుచేత నటించడానికి ఒప్పుకోలేదు. తగిన నాయికకోసం నిర్మాత గాలించి, చివరికి ఢిల్లీలో ఒక నృత్యప్రదర్శనలో హేమమాలినిని చూసి ఆమెకు అవకాశం కల్పించాడు. దాంతో హేమ అమాంతంగా ఎదిగిపోయింది. "లాల్ పత్థర్" లో వహీదా "జానీ మేరానామ్" లో షర్మిలా టాగూర్ నిరాకరించిన పాత్రలను కూడా హేమమాలిని దక్కించుకుంది. "సీతా ఔర్ గీతా" లో ద్విపాత్రలు నిర్వహించడానికి ముంతాజ్ రెట్టింపు పారితోషికం అడిగింది. నిర్మాత రమేష్‌సిప్పీకి కోపం వచ్చి, హేమమాలినిని బుక్ చేశాడు. దాంతో హేమ నెంబర్‌వన్ హీరోయిన్ అయిపోయింది.

'ఏక్ దూజే కే లియే' చిత్రం విషాదాంతం అని జితేంద్ర తిరస్కరించిన తర్వాత "మరోచరిత్ర" హీరో కమల్ హాసన్‌చేత హీరోపాత్ర ధరింపజేశారు. అందులో నాయికగా స్వరూప్ సంపత్‌ను నటించమని కోరితే "నటించడానికి ఏముంది ఆ పాత్రలో?" అంటట; ఆ తర్వాత రతి అగ్నిహోత్రిని బుక్ చేశారు, దాంతో రతి హిందీ స్టార్ అయిపోయింది.

"హరేరామ హరేకృష్ణ" చిత్రంలో జహీదా నిరాకరించిన పాత్రను జీనత్ అమన్ దక్కించుకుంది, "[illegible]" చిత్రంలో హిప్పీ యువతి పాత్రను

వహీదారెహమాన్, అంజు మహేంద్రు తిరస్కరించడంతో శ్యామ్‌బెనెగల్ విసుగెత్తిపోయి ఆపాత్రకు ఒక నూతననటిని ఎన్నుకోదలిచారు. అప్పుడు ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణపొందిన షబానా అజ్మీ మీద పడిందని దృష్టి. అంతే ఆపాత్రతోటే షబానా అజ్మీ విజృంభించింది.

"ప్యాసా" చిత్రంలో హీరోగా దిలీప్‌కుమార్‌ను వేయాలనుకున్నారు దర్శకనిర్మాత స్వర్గీయ గురుదత్. చివరి క్షణాల్లో దిలీప్ జారుకున్నాడు. కోపంలో గురుదత్ వెంటనే మేకప్ వేసుకొని, తానే ఆపాత్రను నిర్వహించడానికి నిశ్చయించాడు. అలా దర్శకుడుగనేకాక హీరోగాకూడా ప్రశంసలందుకున్నాడు గురుదత్.

ఇలాంటివి చెప్పుకపోవడానికి ఎన్నో సంఘటనలున్నాయి.



'ఓ ఇంటి కాపురం' చేస్తూ ఒక్కక్షణమైనా ఎడబాటెందుకని అడుగుతున్నాడు చంద్రమోహన్, కామప్రియను

ఈ పేజీ ఎట్లా వుందో చెప్పండి!

మారుతున్న పాఠకాభిరుచులకు, యువతరం అవసరాలకుతగిన విధంగా పత్రికలో మార్పు చేర్పులు చేయ సంకల్పించాం. అందుకు ప్రారంభంగా సినిమా పేజీలో ఈవారం మార్పుతెచ్చాం. ఈ కొత్త శీర్షిక ఎటావుంది? మీకు నచ్చిందా? ఇంకా మార్పులు చేయడం అవసరమా? మీ అభిప్రాయాలు తెల్పండి-

—సంపాదకుడు

ప్రేక్షకుల పాతమోజుపై ప్రయోగాలు

ఓల్డ్ ఈజ్ గోల్డ్ - అన్నారు. జగపతి పిక్చర్స్ అధినేత రాజేంద్రప్రసాద్ తన పాత చి[illegible] పాటల వన్నీ చేర్చి "[illegible]-1" గా విడుదల చే[illegible] [illegible] దాన్నిబట్టి పాత మీద మోజు కొందరికి తీరలేదని తెలుస్తోంది. అవిజయోత్సాహంతో రా[illegible] ప్రసాద్ "[illegible]-2" [illegible] జూలై 8న. ఈ చి[illegible] పాటలేకాక, కొన్ని హాస్యసన్నివే[illegible] కొత్తగా [illegible] రమ[illegible] కొన్ని హాస్య సన్నివేశాలు [illegible] "[illegible]-2" [illegible] ప్రారట.

ఇట్లాగే [illegible] కూడా [illegible] హాస్యసన్నివే[illegible] "హాస్యాభిషేకం" గా సమీకరించి దలచేస్తారట.

ఆత్రేయ

చాలాకాలంగా అన్నమాచార్యు[illegible] త్రను తెరకెక్కించాలని ఆ[illegible] ఆత్రేయ ఎంతో పరిశోధన గావిం[illegible] దీక్షబూని దక్షిణాది స్క్రిప్టును రూ[illegible] దించారు, కొన్ని కీర్తనలుకూడా రి[illegible] చేశారు, ఇంతలో వున్నట్టుండి హై[illegible] బాద్‌లో సీతారామరాజు గారింట్[illegible] మాటీ జన్మలిమ్మ హడావుడిగా పా[illegible] యులను సమావేశపరచి, అన్నమాచా[illegible] చిత్రాన్ని తాను [illegible] దర్శకత్వ[illegible] తీస్తున్నట్లు ప్రకటించారు. ఇది ఆ[illegible] అభిమానులు చాలామందికి బాధ [illegible] గించింది.

'అవంకసైరవి' చి[illegible] వ్యయప్రియావలకోర్చి [illegible] అనే ఆయన నిర్మించారు. ఆచిత్[illegible] కొంతిల్లు మాదరదరం జరిగింది. అ[illegible] నికి తన్నకుండా అవార్డులు వచ్చి[illegible]



'పతి' అంతటి మగవాడైనా తన పరువాలముందు పిల్లే నంటుంది


కోటి రూపాయలతో మంజుభార్గవి చిత్రం

'శంకరాభరణం' చిత్రం తర్వాత మంజుభార్గవి చాలా పిక్చర్ అయిపోతుందని ఆమెతోపాటు చాలామంది అనుకున్నారు. హిందీ 'శంకరాభరణం' లో కూడా ఆమే నటిస్తుందని వలువురు ఆశించారు. కాని, కథ అడ్డం తిరిగింది. ఆమె అంతరంతకు తెరమరుగున పడిపోయింది. 'నాకేం వచ్చులేదు' అంటూ బెంగుళూరులో కూచిపూడి నృత్య కేంద్రాన్ని నెలకొల్పింది. తర్వాత కొంతకాలం దాకా పైన బెంగుళూరులో స్థిర పడింది. అందుకు కారణం కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి గుండూరావని కొందరి అభిప్రాయం. గుండూరావు కళాపోషకుడే; కాని, మంజు తెలుగు సినిమారంగానికి దూరం ఎందుకు కావాలి?

'శంకరాభరణం' వంటి పాత్ర నాకు లభించలేదుగనక, నేను అర్థమైనపాత్ర లను మిగతా కాకల్లా ఒప్పుకోలేక పోయాను. అంటుందేమి అమద్య. ఇటీవల ఈమె హొయ్యలవర్తకి 'శంకలా' చిత్రాన్ని కన్నడంలో నిర్మించడానికి పూనుకుంది, ప్రధాన పాత్రధారిణి కూడా ఈమే. ముందు పుట్టన్నను డైరెక్ట్ చేసి పెట్టమని కోరుతూ, అడ్వాన్సు కూడా చెల్లించింది. ఎందుకోఏమో. కొంతకాలం మయ్యాక ఆయన అడ్వాన్సును వాపసు చేస్తూ, తాను డైరెక్ట్ చేయలేనన్నాడు.

దానితో మంజుభార్గవిలో పట్టుదల పెరిగింది. ఎలాగైనా ఈ చిత్రాన్ని నిర్మించి తీరాలని 'ఆదిశంకరాచార్య' సంస్కృతచిత్రానికి దర్శకత్వంవహించిన జి. వి. అయ్యర్‌ను కలుసుకుంది. "అమ్మాయీ; ఇది క్లాస్ సబ్జెక్టు, నేను దాగారూపొందిస్తాను. ఐతే రాబడి ఆశించవద్దు, ఏదిన్నిప్రొబ్యూటరూ సంసిణీకితీసుకోక పోవచ్చు. కాని, నీకు నాయికగా, నిర్మాతగా 'శంకరాభరణం' చిత్రాన్ని మించిన పేరొస్తుంది. అవార్డులుకూడా వస్తాయి. ఖర్చుమాత్రం దగ్గరదగ్గర కోటిరూపాయలదాకావచ్చు" అన్నాడట. 'ఓకే' అనేసింది మంజు. గుండూరావు వంటి వారి అండదండలుండగా ఆమెకు ఒక కోటి లెక్కా?

శ్రావణబెళగోళలో 57 అడుగుల బాహుబలి విగ్రహం ముందు చిత్రీకరణ మొదలైంది. మైసూరు దగ్గరున్న ఆ జైనుల పుణ్యక్షేత్రంలో ఇంతవరకు ఏ సినిమా తీయడానికి అనుమతించబడలేదు. ఐతే, మంజుభార్గవి ఎట్లా అనుమతి పొందగలిగిందన్న విషయం అందరినీ విస్మయంగొల్పింది. అక్కడ సినిమా షూటింగ్ జరిగినందుకు జైన్ యువజన సమాజ్యవారు తీవ్రనిరసనను తెలిపారట.


పొగనుకు ఉపమానం
తానేనంటూంది
'వజ్రాయుధం' లో శ్రీదేవి

పోటీగా అన్నమాచార్య

...న్న సమ్మకం కలిగింది. వెంటనే ...రావన్నరాజే అదికార్గిని కొరిపించి ...శ్రే చిర్మాతలుగా విజదం చేయుందారు. ...వార్డుంతోపాటు ఆదాయం కూడా ...క్కించుకున్నారు. ఇప్పుడు అత్రే ...తో పోటీపడి అన్నమాచార్య ...త్రాన్ని పేర్కు తీస్తాననడంలో చిదంబర ...తూన్యమేమిటో అంతుబట్టకుండా ...ంది.

కాని, అత్రేయ ముందుకు సాగు ...న్నారు. చిత్తశుద్ధితోచేసే కృషికి ...జయం తథ్యం.

కీర్తిశాంతంలో అర్ధదారితొక్కినారికి ...ంటరుగుతుందో అందరికీ తెలిసిందే,

ఛాయాగ్రాహకుడు రామకృష్ణారావు కన్నుమూత

కె. ఎస్. రామకృష్ణారావు సహృదయుడు, చక్కని ఛాయాగ్రాహకుడు. 'మరో ప్రపంచం, పవిత్రబంధం, మది ...పండాలు, ఉండమ్మా బొట్టుపెడతా, మాయదారి మల్లిగాడు" వగైరా పాతిక చిత్రాలకు పనిచేశారు. వచ్చకామెర్లతో జూలై 28న మద్రాసు అపోలో హాస్పిటల్‌లో కనుమూసిందారు. వయసు 57 భార్య, ఇద్దరు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నారీయనకు.

మనరాజధానిలో ఫిల్మోత్సవ్ 86

మనదేశంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు పదేళ్లుగా జరిగినా ఎన్నోలోటుపాట్లు ఏర్పడూనవచ్చాయి. వలు విమర్శలకు గురిఅవడంచూమూలు. 1986 జనవరి 10 నుంచి 24 వరకు హైదరాబాదులో మొదటిసారిగా అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరుగుతుంది. ఎవ్వరూ వేలెత్తి వంకపెట్టకుండా ఏంతేలా చాలా పకడ్బందీగా జరగడానికి పన్నాహాలు చేస్తున్నాం" అన్నారు ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు యు. విశ్వేశ్వరరావు. ఈయననిర్మాత. మన ముఖ్యమంత్రిగారి వియ్యంకులూను.

రామోజీరావు ఆదర్శం


రామోజీరావు ఏంచేసినా విస్తృతంగా, కనికొత్తరీతిలో ఉంటుంది, ఒకకాలుమ ప్రమాదకరవశాత్తు పోగొట్టుకున్నా - నర్తకి కావాలనే తన జీవితాశయాన్ని పట్టుదలతో నెరవేర్చుకున్న ఒకయువతి జీవగాథను 'మయూరి'గా తెరకెక్కించారు. ఒక విజాగథను తెరకెక్కించేంతటి సాహసాన్ని ఇంతవరకు ఎవరూ చేయలేదు. ఈ చిత్రంలో అగ్రశ్రేణి నటీనటులు లేరు, అయినా, విడుదలైన అన్నికేంద్రాలలో విజయవంతంగా వంద రోజులు పూర్తి చేసుకుంది.

సాధారణంగా శతదినోత్సవాలను మద్రాసులోని ఏ త్రీస్టార్ హోటల్లోనో, అవలబ్యాక అహారాల వసతిలో భారీ ఎత్తున వటాటోపంగా చేస్తుంటారు. ఇక ఉపన్యాసాలకు కొదవ ఉండదు. రామోజీరావు అట్లాంటి ఆర్భాటమేమీ చేయులేదు. 'మయూరి' చిత్ర విజయానికి కారకులైన కళాకారులకు, సాంకేతిక నిపుణులకు మొమెంటోలను వారి గృహాలలో అందజేసి వారిని మాత్రమే విందుకు ఆహ్వానించారు.

వాస్తవానికి శతదినోత్సవాలకు మూలకారకులెవరు? తాము కష్టపడి సంపాదించిన డబ్బుతో టిక్కెట్టుకొని చూసి ఆదరించిన ప్రతి ప్రేక్షకుడూ, వాళ్ళు ఉండేది ఆంధ్రరాష్ట్రంలో, వాళ్ళగురించి ఏమీ పట్టించుకోకుండా ఈ మన విజయానికి తామే కారకులని విర్రవీగడానికి ఎంతో ఆడంబరంగా ఎవరెవరో, ఎవరెవరో పేరో ఖర్చు పెట్టడం ఎందుకో అర్థంకాదు. ఆ డబ్బును ప్రజలకు ఉపయోగించే రీతిలో ఎందుకు ఖర్చుచేయకూడదు? ఏ ధర్మసంస్థలకో, విద్యాలయాలకో విరాళంగా ఎందుకు ఇవ్వకూడదు? నిర్మాతలు ఆలోచించాల్సిన విషయమిది.

పి.సి. రెడ్డి ప్రతిభ నిరుపయోగమా?

పి. చంద్రశేఖరరెడ్డి గ్రామీణ వాతావరణంగల ఇతివృత్తాలను తెరకెక్కించడంలో దిట్ట. స్వయంగా కథకుడుకూడా. అందుకే చక్కని చిత్రాలను అందించాలని ఆయన ఆశయం. ఈ ఆశయం ఎవరికికావాలి? ఒక చిత్రంలో ఎన్ని సెక్స్‌డ్యాన్స్‌లు వున్నాయి - అని అడిగి తెలుసుకొని, ఆచిత్రాన్ని ఎవరూ కొనుక్కోరు. లేక పంపిణీకి తీసుకోరు. అందుకే సహదేవ వెంకటేశ్వరరావు నిర్మించే విజయరాఘవేంద్ర మూవీస్ వారికి శ్రీమతి రాధికారావు రాసిన "ఖైదీ నాగమ్మ" కథను పి. చంద్రశేఖరరెడ్డి ఎన్నుకున్నారు. మాధవి, అర్జున్ సర్జా, సంగీత, పి. ఎల్. నారాయణ, వేదం, జయశ్రీ, జానకి, జయవిజయ, సిరోజ మనోహర్‌తోపాటు పాము, ఎద్దు, కోతి కూడా నటిస్తాయట. మాటలు: పూసల. పాటలు: వేటూరి, కెమెరా: ఎస్. ఎస్. రాజా, సంగీతం: వేమూరి తని, వ్యాఖ్యాలు: శివసుబ్రహ్మణ్యం, కాశీ-సహదర్శకత్వం: కృష్ణకిశోర్‌రెడ్డి. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ధ్రువకుమార్ పొన్నతోట కమురాం.


ఎవరి మనసుపై ఎవరు విజయం సాధించారో-
'జయం మనదే' లో చెప్తారు కృష్ణ, శ్రీదేవి

పేర్లకు కరువొచ్చింది

సినిమాలకు ఏమిపేరుపెట్టాలో తోచడంలేదు నిర్మాతలకు, పెద్దోలు పేరు పెట్టేస్తున్నారు. ఎస్. భావనారాయణ నిర్మించే సాయికిరణ్ మూవీస్‌వారి చిత్రంపేరు "బూచీ" షూటింగంతా అయిపోయింది. భానుచందర్, అహల్య, శ్రీధర్, పి. అర్. వరలక్ష్మి, ప్రభాకర రెడ్డి, మాడా, మాస్టర్ అర్జున్, బేబీమీనా నటించారు. కథ; రాబిన్, మాటలు: మధు, పాటలు: వేటూరి, సంగీతం: జయరాజా, కెమెరా: వధాపతి, నిర్వహణ: బాబూరావు, సమర్పణ: గోగినేని ప్రసాద్, దర్శకత్వం: మణివణ్ణన్.

మాయదారి మరిది

సుచిత్రవారి సస్పెన్స్ థ్రిల్లర్, సుకా మాయదారి మరిది, సుజాత సదన, త్వరలో విడుదలచేయడానికి ఎం. ఎస్. సుభాష్ సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రంలో ఇంకా సత్యనారాయణ, గిరిబాబు, సంయుక్త, వేలు, శ్రీలక్ష్మి, సాక్షిరంగారావు, అనూరాధ, గెస్టుగా శంగకాళ్, మధాకర్ నటించారు. రచన సత్యానంద్, పాటలు వేటూరి, సంగీతం చక్రవర్తి, కెమెరా వి. కోటేశ్వరరావు, కళ తోట హేమ

—10వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు (1వ పేజి తరువాయి)

చెప్పి కాలేజి ప్రిన్సిపల్, డాక్టర్ దేవర కొండ చిన్ని కృష్ణశర్మ, డాక్టర్ కలాశ రమణ శర్మ, శ్రీ మతి [illegible], పైడేహి [illegible] వై. వి రెడ్డి ప్రసంగించారు. వర్ధమాన సమాజ కార్యదర్శి అగస్త్యరెడ్డి [illegible] [illegible] [illegible] స్వాగతం చెప్పారు.

చివర్న వై. వి. రెడ్డి కొందరు వృద్ధ పండితులను సమావేశంలో సత్కరించారు.

వి ఆర్ కాలేజి కమిటీ వదంతులు

వి ఆర్ కాలేజి కమిటీని రద్దు చేశా కన్నవ్వుకారు ఎవరు పెట్టారో గాని, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొందరు నమ్ముతున్నారు.

విచారించిచూస్తే అది కేవలం వదంతి అని తేలింది. వెంకయ్యనాయుడు గారు ఆ ప్రయత్నంలో హైదరాబాదులో మకాం పెట్టివున్నారు; కొందరు తెంగు దేశీయుల సహకారంతో [illegible] ఉన్నట్లుంది; అంతే.

కాలేజి కమిటీ ఎన్నిక లు జరగ కుండా నియంతృత్వం చలాయించడం ధర్మంకాదు; ప్రభుత్వం రద్దుచేసినా, చేయకపోయినా, కమిటీవారే స్వచ్ఛందంగా గద్దెదిగి, ఎన్నికలు నిర్వహించడం గౌరవంగా వుంటుంది.

మైపాడులో పబ్లిక్ స్కూలు

రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో మైపాడు బీచ్‌లో ఒక పబ్లిక్‌స్కూలు నెలకొల్పేందుకు కాంట్రాక్టర్ శ్రీ కె. వి. రెడ్డి యత్నిస్తున్నారు. హైదరాబాదు సమితి అధికారి [illegible] స్వామి ఇందుకు అంగీకరించారట. స్కూలు ఏర్పాటువిషయమై చర్చించేందుకు 18 తేది రోటరీ ఆడిటోరియంలో సమావేశం జరుగుతుంది; ఆసక్తిగల భక్తులు, స్థానికులు పాల్గొనవచ్చు.

18 తేది కస్తూరిబా కళాక్షేత్రంలో రిటైర్డ్ మెడికల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కోటేశ్వరమ్మ షష్ఠి పూర్తి జరుపుతున్నారు డాక్టర్ కె. వి. రెడ్డిగారు. ఈ సభకు పద్మావతి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వసంతా అయ్యంగార్ అధ్యక్షత వహిస్తారు; ప్రొఫెసర్ కోటేశ్వరమ్మ నెల్లూరీయులు.

అడవుల ధర్నా

నెల్లూరు అడవుల అభివృద్ధి కార్పొరేషన్ సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో, 8 తేది రీజనల్ మేనేజర్ ఆఫీసు ఎదుట ధర్నా జరిపారు. 250 మంది ఉద్యోగులు ఇందులో పాల్గొన్నారు. ఒక్క ధర్నాకే ఉద్యోగులందరికీ 30 రూపాయల లెక్కన చెల్లించడానికి అంగీకరించారట, మేనేజర్‌గారు. దెబ్బకు దెయ్యం జరుగుతుందని ఊరకే అన్నారా?

రిటైర్డు ఉద్యోగుల నిరసన

సుప్రీంకోర్టు ఉత్తర్వు ప్రకారం, రిటైర్డ్ ఉద్యోగులకు తిరిగి సర్వీసులో చేర్చుకోవడానికి గ్రాట్యుటీ లు వాపసు, మెడికల్ సర్టిఫికేట్లు వంటి షరతు లు విధించారని, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు [illegible] ప్రకటనలను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖండించింది.

10 తేది సాయంత్రం, రిటైర్డు సబ్ జడ్జి శ్రీ శ. వి. [illegible] తమ సంఘం తరఫున ఒక పత్రికావిలేఖరుల సమావేశంపెట్టి, ఒకప్రక్క ప్రభుత్వం సుప్రీంకోర్టు ఉత్తర్వులనుతిరస్కరించి,50 శాతంమంది రిటైర్డుఉద్యోగులను అన్యాయం చేస్తున్నదని, ఇప్పుడు పేను ఈ సమస్యను మరింత జటిలంచేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులను అర్థంచేయడం తమకు ఇష్టం లేదని, ఇది అందరూ అర్థంచేసుకోవాలని కోరారు.

తప్పుడు తూకాల కేసులు

నెల్లూరు వెయిట్స్ అండ్ మెజర్స్ అసిస్టెంట్ కంట్రోలరు, ఇటీవల జిల్లా అంతటా వరుసగా దాడులుజరిపి 65 తప్పుడు తూకాలకేసులు పట్టుకున్నారట.

ఎక్కడో సూళ్ళూరుపేటకు వెళ్ళాలా? టౌనులోని కూరగాయల మార్కెట్లలో తూకాలు వస్తే మోసంగాన్నుంటే పట్టించుకోరేమి?

కుల్లూరు అగ్నిప్రమాదం-200 ఇళ్ళు దగ్ధం

పొదలకూరు తాలూకా, కుల్లూరులో 9 తేది పెద్ద అగ్నిప్రమాదం; హరిజన, అరుంధతీయవాడలు రెండూ అనవాళ్ళు లేకుండా వశుకుబూడిదయ్యాయి.

ఒక గుడిసెలో ఎవరో పొయ్యి ఆర్పకుండా వదిలేసిందట; ఆ నిప్పురవ్వలు ఎగిరి గుడిసె అంటుకుందట; అదేసమయంలో ఈదురుగాలివీయడంతో, మరునిమిషంలో గుడిసెలు గుడిసెలే అగ్నిదేవుడికి ఆహుతైపోయాయి. గూడూరునుంచి అగ్నిమాపక దళం వచ్చిందికాని, అలోగానే అంతా బూడిదయింది.

మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎం. గంగాధరం, జిల్లా సేవాదళ్ శ్రీ [illegible] తదితరులు కుల్లూరువెళ్ళి, నిర్వాసితులకు బియ్యం, గుడ్డలు తమకు తాముగా పంచిపెట్టారట. ప్రభుత్వపరంగా కూడా సహాయం చేసేందుకు గంగాధరం యత్నిస్తున్నారు.

ఈ ప్రమాదంలో నష్టం రమారమి 10 లక్షలని అంచనా.

విశాఖలో నెల్లూరు యువకుని మృతి

చంద్రశేఖర్ అనే నెల్లూరు యువకుడు 8 తేది విశాఖపట్నంలో ఒకచోటి [illegible] విషయాన్ని [illegible] తెలిసి, అతని భార్య పేరు విజయ. ఆమె తల్లిదండ్రులను చూడడానికి గూడూరుకు వచ్చిందని, ఈ యువకుడిమృతి వార్త అందజేయడానికి అడ్రసు తెలియలేదని విశాఖపట్నంనుండి శ్రీమతి కృష్ణ [illegible] తెలియజేశారు.

విజయ, తండ్రి గూడూరులో ఒక సైకిల్‌షాపు యజమాని అని మాత్రం తెలిపిందట; చంద్రశేఖర్ తమ్ముడు నెల్లూరు రైల్వేస్టేషను [illegible]

మాత్రమే జరుగుతోందనుకునేవారికి చెప్పారట. వీరిద్దరిది ప్రేమవివాహమట. పాపం అందరూ వుండీకూడా అనాధ రావున గురైనారు.

మరణం

సంస్కృత పండితుడు, ఆయుర్వేద వైద్యంలో దిట్ట శ్రీ చింతపాటి శ్రీనివాసాచార్యులు (85) 6 తేది నెల్లూరులో మరణించారు. వేదసంస్కృతకళాశాలలో ఉపాధ్యాయుడుగా 30 సంవత్సరాలు పని చేశారాయన. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒకకుమారుడు వున్నారు.

పరీక్షాఫలితాలు

గతవారం ఇచ్చినవికాక, మరికొన్ని ఫలితాలు దిగువ ఇస్తున్నాము.

10 వ తరగతి

కాలేజి	పరీక్షకు కూర్చున్నవారు	ఉత్తీర్ణులు	శాతం
గుండెమడకలం	18	14 (5)	78
వక్కేవల్లి	90	40 (9)	44
చిన్నచెరుకూరు	61	13 (2)	21

సీనియర్ ఇంటర్

కాలేజి	పరీక్షకు కూర్చున్నవారు	ఉత్తీర్ణులు	శాతం
వి. ఆర్. కాలేజి	921	396(165)	44
పిడవలూరు డి.కా.	62	36(11)	60
కావూరు జూనియర్ కాలేజి	34	19(4)	56
వెంకటగిరి సర్వోదయ	155	85(11)	55
సూళ్ళూరుపేట జూ. కా.	151	44 (17)	29

నెల్లూరు బజారు

మొలగొలుకులు (1974)వడ్లు		1700-00
,,	(1972)	1650-00
ఐ. ఆర్. 20	,,	1400-00
3608		1380-00

జి ప సమావేశం (2వ పేజి తరువాయి)

ఎమ్మెల్యే శ్రీ [illegible] వెంకయ్యకోరారు. గ్రామీణ నిరుపేదల సంక్షేమంకోసం కేంద్రం ఇచ్చే ఎన్ ఆర్ ఇపి నిధులను మండల భవనాలు కట్టడానికి వాడడం వల్ల కోఆప్టెడ్ సభ్యుడు శ్రీ మాల్యాద్రి నిరసన తెల్పారు. ఈ పథకం క్రింద కోటి 68 లక్షల నిధులొస్తే, 68 లక్షలతో 15 మండల భవనాలు కడుతున్నారట. ఇది ప్రభుత్వ విధానమని చెప్పి తప్పించుకున్నారు [illegible]

సాధారణంగా జి ప. సమావేశాల్లో అంటీ ముట్టనట్లు, రాకి రానట్లు వుండే మంత్రివర్యులు చాలా చురుకుగా కన్పించారు. ఈ సమావేశంలో అది ప్రత్యేక విషయం ఇంతులో!

జిల్లావార్తలు (4వ పేజి తరువాయి)

గూడూరు చీరల చోరి

గూడూరు తపాలాఫీసు ఉద్యోగి శ్రీ పి ఎస్ నాగరాజు నాయుడు ఇంట్లో జరిగిన చోరీ జరిగింది విలువైన సిల్కు చీరలు, ఇతర గుడ్డలు ఎత్తుకొని పోయారట వీటి విలువ దాదాపు 17 వేలట. కొంత స్టీలు సామానుకూడా తోకగ్గినట్లుంది.

దొంగతనం జరిగినరోజు నాయుడు, భార్యాసమేతంగా తిరుపతికి పోయివుంది నాడట. తిరిగివచ్చేసరికి ఇంటి తలుపు విరగ్గొట్టి, దొంగలు దోచుకుపోయారు. పాపం కొత్తగా పెళ్ళయిన జంట వీరిది!

సవరణ

5-7-85 తేది జమీన్‌రైతు 8 వ పేజి రెండవకాలం జాబితాలో సెంధు ప్రకటనలో వక్కంటి మేకొల్లు వెంకురెడ్డి బదులు మేకొల్లు వెంకురెడ్డిగా సవరించుకోవలసినది. —మేనేజరు

జిల్లా ఎల్లలు చెరిపేసిన కందుకూరు మండలాలు

[illegible]

మా విలేఖరి

[illegible]

—కొనసాగింపు 11వ పేజీలో

నిర్వాహకుల వికాసంతోనే నవవికాస్‌కు నూకలు చెల్లాయా?

[illegible]

శిథిలమైపోయిన కావలి సేవా సంస్థ

[illegible]

—కొనసాగింపు 10వ పేజీలో

కావలి డి॥ ము॥ కోర్టులో
O. S. 15 of 80

పి. వెంకటసుబ్బయ్య —వాది
బొమ్మలాట శ్రీదేవమ్మ —ప్రతివాది

ఓపెను యాలం ప్రకటన

ప్రతివాది తాలూకు కావలి తాలూకా కొత్తపల్లి గ్రామంలోనున్న ఈ క్రింది పెద్యూలు దాఖలా భూమి (మెట్ట) పై కోర్టువారియందు ఓపెనుగ 20-7-85 వేలం మ. 3 గంటలకు జరుపబడును పాటదారులు పాడుకొనవచ్చును.

SNo 197	ఎ. 22-94 ఐ	
194	5-07	
198	10-92	
199	29-01	
193/1	5-54	
193/2	0-85	
195	9-58	
	86-81 లో	

ప్రతివాది తాలూకు విభాగము కావియ. 21-00 ఐ మెట్టభూమి గవర్నమెంటు పాట రు. 15,000/-

షరా: పాటదారులు పాట కాలములో రు. 500/- ధరావత్తు చెల్లించవలెను. పాటతెగగానే 1/4వంతు చెల్లించి కొరకు మొత్తం 15రోజులలో చెల్లించవలయును అట్లు చెల్లించనియెడల పాట రద్దుపరచి నోటీసులేకుండానే తిరుగా వేలం జరుపబడును. 1/4 వంతు మొత్తం forfeit చేయబడును.

—దర్శనం శ్రీనివాసమూర్తి
వాది తరపు అడ్వొకేటు

నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో
నెల్లూరు సబ్‌కోర్టు I.P.No. 12/82
కూకపాటి వెంకటసుబ్బయ్య
S/o. వెంకటరత్నం
వావిలి-ఇజాపాళ్యెంటు
యాలం ప్రకటన

పై నెంబరు ఐ.పి.లో ఇజాపాళ్యెంటు తాలూకు భూములను వసలి 1395 అనగా 1-7-85 to 30-6-86 వరకు కౌలు యాలం తేది 17-7-85 వగలు 2 గం॥ నెల్లూరులో ఈ ఆఫీసులో వావల్ల ఇజా కంగములా తాలను వేయబడును. పాటకరులు ఆ సైహాబు వగైరాలు ఈ ఆఫీసు వనివేళలో తెలుసుకొనవచ్చును

వేలం యాలం తేది 17-7-85
—వి. అంకిరెడ్డి
అఫిషియల్ రిసీవరు, నెల్లూరు

కావలి సేవాసంస్థ

(కావలి విలేకరి)

ఈ దినం వెలుగు 'సేవా' అన్నా అవిసింపుట కు ప్రదాశం జరగడంతో, గుజరాత్ సేవా సంస్థ అనేసంస్థ ఎంతో వస్తువునైకెండి 4 లక్షల రూపాయలను ఒక్క మొత్తంగా నవవికాన్ జోలిల్లో వేసింది. దానితో మరొక రెండు భూరి భవనాలు నిర్మించారు, 'ఆదర్శ సేవా'కు అనుగుణంగా వీటికి దుర్గాబాయ్ దేశముఖ్ భవనాలుగా నామకరణం చేశారు.

ఈరోగా ఢిల్లీకోవి సెంట్రల్ రిలీఫ్ కమిటీ మరింత నిధులు ప్రోగుచేసి ఇచ్చింది. అందజామంచి వదేవరి— ఈ అశోకలో విరంతరాయంగా నిధులు వర్తింపచి, నవవికాన్‌ను సుసంపన్నం చేశారు, మొత్తంమీద ఈ మధ్యకాలంలో వదిమూడి వదిహేను లక్షలు తక్కువ కాకుండా నిధులందినంటాయని అంచనా.

అక్కడక్కడ అంతా వేటాషే జరిగిన సేవాకార్యక్రమాలు ఇంతింత పెద్ద మొత్తాలు వసూలుకావడంతో వదవ్ ప్రేక చేసినట్లు నిల్చిపోయాయి.

ఈనిధులు నవవికాన్ నిర్వాహకులలో ఎందరిని 'ఎకసిక' చేశామో తెలియదు కాని అవి చేతికందినవాటినుంచి సంస్థ వతనం ప్రారంభమైంది.

సెంట్రల్ రిలీఫ్ కమిటీ తదితరాల నుంచి లక్షల్లో వచ్చిననిధులలో, స్పాన్సర్ షిప్ అనే వథకం ప్రారంభించినట్లు చెప్పుకున్నారు. పేద హైస్కూలు విద్యార్థులకు ధనసహాయంచేయడం ఈవథకం లక్ష్యమట.

అయితే ఈవథకం ఎక్కడ అమలు చేస్తున్నారో, ఎవరికి, ఎంతెంత ఇస్తున్నారో చిదంబర రహస్యంగానేవుంది. ఈ వథకంకోసం ఇద్దరు ఉద్యోగులను నియమించారు కాని వారేమి వనిచేస్తున్నారో అడిగ అర్థంకాదు. అసలువిరర్థమేమి అందుకు లక్షలనిధులున్న ఈసంస్థ ఉద్యోగులకు జీతాలిచ్చి అడుసెందిలైంది.

అదిలో మొదలుపెట్టిన బాల్యా డీ స్కూలు రెండేళ్ళ క్రితమే అంతమైంది. దానితోటి ఆహారవథకం, ఆరోగ్య కార్యక్రమాలుకూడా అదృశ్యమైనాయి. కట్టుమిషన్లు తుప్పుపట్టిపోయాయి. టొక్కుల తయారీ, పెయింటింగ్ సామగ్రి ఒక గదిలో బందికమై, బూజుపట్టిపోతున్నాయి.

భవనాల తలుపులుతీసే దిక్కుకూడా లేదు. విశాలమైన ఆ అవరణం పందులకు క్రీడాస్థలమైపోయింది. కున్నల్లో ఉల్ల దిబ్బ ప్రాంతంలో నవవికాన్ నడిపిన గిరిజన ప్రాథమిక పాఠశాలలు పాడుబడిపోయాయి, వాటిల్లో వనిచేసేవారి కార్లను ఇళ్ళను వెళ్ళగొట్టారు.

నవవికాన్ కార్యాలయంగా వుండిన పూరిపాకలు ఇళ్ళు అంతా పాలానశేక నవ్వ ఎగిరిపోయి, చెదలు పట్టి శిధిలమైపోయాయి.

అందరూ వాహినీవారి పెత్తనమను అన్న ఈ సేవాసంస్థ ఇట్లా చీలించిపోవడం విచిత్రంగావుంది. అక్కడ్లో జరిగిన స్వాహాను కాకులెవరో కూడా అంతు బట్టడంలేదు.

అయితే కొందరు చెప్పడం- పేకును వైరెక్టర్లలో అని ఒకటి షేవిన్నప్పటికి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుకున్న మిగిలిన వారికి సంస్థతో ఎప్పుడో సంబంధాలు తెగిపోయాయి. సమావేశాలు జరపడం కాని, లెక్కవెక్కలు చూడటంకాని జరగనేలేదని ఒక అభిప్రాయం.

అర్. ఎల్. రెడ్డిగారి మరణానంతరం హేమంతారావుగారు దీనికి అధ్యక్షురాలైంది. ఆమె అస్వస్థులైనందున కావలికివచ్చి పాటు బడ్డి భవనాలలో విరామవడంలో కొద్ది సేపు తిరిగి పోవడం తప్ప చేయగలిగింది, చేస్తున్నది ఏమీ వున్నట్లులేదు.

లక్షలసొమ్ము నృరా గా పోయిందే, స్వాహాఅయిందే అన్న అవేదనేగాక, వమాజానికి మహత్తరమైన సేవచేయుగల్గిన ఒక అదర్శసంస్థ అన్యాయంగా అణాను పాలైందన్న చింతకొనైనా, అధికారులు నవవికాన్ సంస్థపై దర్యాప్తు మొదలు పెట్టడం అవసరం.

ఈ అశోకలాంకలో జరిగిన స్వాహా కార్యక్రమాన్ని, నిధుల వ్యయాన్ని పరిశీలించి వివరాన్ని గురించి జిల్లా ఇంగా దర్యాప్తు చేసి, ఎక్కడ ఏలోవం జరిగిందో తెలిసి వట్టి, దాన్ని అంపై గట్టికృతినుగొని నూతన పాలకవర్గంలోనైనా సంస్థను పునరుద్ధరించడం అవసరం. అది జరిగి కాకుండ, విబుధైన భవనాలను మళ్ళీ సేవాసంస్థకో అప్పగించేస్తే మంచిది.

నవవికాన్ కార్యకర్తలందరూ జవహర్ భారతీయుడుగానడం, వైస్ ప్రిన్సిపాల్ డైరెక్టర్ రామచంద్రారెడ్డికి ఏదేయీమ కావడమే నిర్మించిన నిధుల దుర్వినియోగానికి, వస్తువదులాకి కారణమైందని ప్రజల అభిప్రాయం. వివరాలేమో!

సినిమా వార్తలు

(మద్రాసు విలేకరి)

సుందర్, నిర్మాణం అదుర్తి భాస్కర్, దర్శకత్వం బి. లీలావరప్రసాద్.

బాలూమహేంద్రదంపతులకు కారాగారవాసం

నటి శోభ మృతి విషయంలో పోలీసుల దర్యాప్తు చేస్తుండగా బాలు మహేంద్ర గురించి కొన్ని కొత్త విషయాలు బయటపడ్డాయి. అతను, అతని భార్య అఖిలేశ్వరి శ్రీలంకకు చెందిన వారట. కాని, వాళ్ళు భారతీయులని దొంగ పాస్‌పోర్ట్‌లు సంపాదించి మోసం చేశారనే నేరంమీద వారిద్దరికీ నాలుగు మాసాల కఠిన శిక్ష జూలై 22న మద్రాసు రెండవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు విధించారు. "నాకు భారతీయ చిత్రాలవల్ల 1978 లో, 1983 లో రెండుసార్లు జాతీయ అవార్డులు వచ్చాయి, నేను భారతీయుడ్ని నే నెవ్వుడూ కోవినికి ఎంతో గర్వపడతాను. కారాగార శిక్షవల్ల నా వృత్తికి ఎంతైనా భంగం కలుగుతుంది" అని బాలూమహేంద్ర ఎంతగానో వాపోయాడట. త్వరలోనే సెషన్స్‌కోర్టులు అప్పీలు చేసుకుంటాడట. అక్కడ ఏమవుతుందోమరి.

"రక్తసింధూరం"

యండమూరి వీరేంద్రనాథ్ కథ అధారంగా ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో ఎ. శేషారత్నం నిర్మించిన గోపీచిత్ర్స్ "రక్తసింధూరం"చిత్రంలో చిరంజీవి హీరో. రాధ, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, అన్నపూర్ణ వగైరా నటీనటులుకూడా ఉన్నారు. అగస్టు మొదటివారంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సంభాషణలు: సత్యానంద్, పాటలు: వేటూరి, సంగీతం: చక్రవర్తి, కెమెరా: లోక్‌సింగ్, కళ: కె రామలింగేశ్వరరావు, కో-డైరెక్టర్: రంగారావు, నిర్వహణ: శాస్త్రి రామారావు, నిర్వహణ: కృష్ణమూర్తి, సమర్పణ: ఎ. గోపాలకృష్ణ.

కృష్ణ 'మహామనిషి'

ఉప్పలపాటి సూర్యనారాయణబాబు నిర్మించే చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం ఒక విశేషం, జయప్రద, శారద, ప్రభాకరరెడ్డి, జగ్గయ్య, గిరిబాబు వేలు, విజయచందర్, జ్యోతిలక్ష్మి సంయుక్త, సుధాకర్, ప్రసాద్‌బాబు ఇతర ముఖ్య పాత్రలు ధరిస్తున్నారు. కథ, మాటలు: మహారథి, సంగీతం: కె. వి. రామచంద్రలు కెమెరా; గోపీకృష్ణ, కళ: కోదండం, నృత్యాలు: సీను, ఛాయ: కోటగిరి గోపాలరావు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఎం. బాలయ్య.

"ఇల్లాలికోపరీక్ష"

శాంతిశ్రీ ప్రసాద్ దర్శకత్వంలో మోహన్ బాబు కథానాయకుడుగా ద్విపాత్రలు నిర్వహించిన చిత్రం, శారద, రాజ్‌ప్రియ, సత్యనారాయణ, జగ్గారావు, ఆర్. నరసరాజు, విజయ్, సత్యనారాయణ, అనూరాధ పాల్గొన్నారు. కథ- మోదుకూరి, మాటలు- గణేష్ పాత్రో, పాటలు- వేటూరి, సంగీతం- రాజ్-కోటి, కెమెరా- విజయ్‌రాజ్, కళ- కె. రామలింగేశ్వరరావు, కూర్పు-నాయిని మహేశ్వరరావు, నిర్మాత- రామచంద్రరాజు, దర్శకత్వం- కె. వెంకట్రామరాజు జూలైలో విడుదలవుతుంది.

కోడూరిబాబుతో ఎ. వి. ఎం. వారి బంధం

తండ్రీ కొడుకులుగా కోడూరిబాబు తెలుగుపాత్రలు నిర్వహించే "బంధం" చిత్రాన్ని రాజామండ్రి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎం. కుమరన్, ఎం. షణ్ముగం నిర్మిస్తారు. రాధిక నాయిక. సూత్రం ప్రసాద్, వేలు, మురళీమోహన్‌కూడా వుంటారు. అగస్టు 27 వషూటింగ్ ప్రారంభమై, అక్టోబరులో పూర్తవుతుంది. మాటలు: పూసల, సంగీతం: చక్రవర్తి, కెమెరా: డి. డి. ప్రసాద్.

In the court of the District Munsif Kadiri

O. S. 144/80 E. P. 118/83

B. Adinarayanappa —D.Hr.
B. Vemanarayana —J.Dr.

— వేలము ప్రకటన —

పై నెంబరు దావాలోని వాది పై నెంబరు దావా డిక్రీకి వసూలు చేసుకొను నిమిత్తం ఈ క్రింది ప్రతివాది తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తులు వేలమునకు గోరియుత్నందున వదరు ఆస్తులు 13.8.85 తేది ఉదయం 10 గం॥ లగాయితు సాయంత్రం 5 గం॥ వరకు పై కోర్టులో వేలము వేయబడును కావలసినవారు వేలములో పాల్గొనవచ్చును.

— షెడ్యూలు —

Lands situate at Tanakallu with in the S R. D. of Tanakallu and R,D. of Anantapur

1) Govt. Dry	284-1	Ac. 0-58	} పైలి1/2 భాగం		
2) " "	284-6	4-00			
3) " "	284-13	1-28			
				D.Hr. Value	Ameena Value
				Rs. 4000/-	1800/-
					6000/-
					5000/-
4) " "	292	10-20			
			పైని 1/4 భాగం	1000/-	10000/-

- T. VENKATARAMANA
Advocate for D.H.R.

జనవాణి

(3వ పేజీ కొరవ)

కోచింగ్ సెంటర్ల దోపిడీ

నెల్లూరు టౌన్‌లో అన్నింటికన్నా వ్యాపారాలకి కోచింగ్ సెంటర్ల వ్యాపారం మేలుగా వుంది. ఉన్నతవిద్యలో, భావి జీవితంలో నిచ్చెనలు ఎక్కాలనే తపన గల్గిన విద్యార్థినీ విద్యార్థులను లెక్కలతో దోచుకుంటున్నారు. పేర్లు ప్రచారం చేస్తున్నారు.

మెడికల్, ఇంజనీరింగు ఎంట్రన్స్‌లలో ఒక్కొక్క సబ్జక్టుకు 900 నుండి 1200 రూపాయలవరకు ఫీజు చెల్లించవలసి వస్తుంది వీరికి. చదువుచేటితో విద్యార్థులను, తల్లిదండ్రులను ఇంత దారుణంగా పిండుకోవడం చేయడం మరెక్కడా లేదు.

సెంటర్ నిర్వాహకులు ఏడాది తిరిగే సరికి లక్షాధికారులైరి. ఇన్‌కంటాక్స్ అధికారులు కన్నెర్రజేసి సరిచూస్తే, ఈ అల్ప సంపాదన ఎంత ఎక్కువగుతుందో ఊహించుకోవచ్చు.

విద్యార్థుల నోళ్లు కొట్టి, వేలు గుంజి, అధికారులకు ముడుపులు సమర్పించే బదులు, ఫీజులు తగ్గించుకుంటే మేలు కదా! కాకులకొట్టి గ్రద్దలకు వేయాలనే తత్వమెందుకు వీరికి? వీరికింతంత ఫీజులు కట్టడానికి తల్లిదండ్రులు పడుతున్న బాధ తెలుసుకుంటే, అన్యధర్మమౌతుంది తమ దెంత విలువైందోనని.

నెల్లూరు —కె. వి రమణారెడ్డి

దేవాలయంలోనూ పార్టీ ప్రచారాలా?

దర్గామిట్టలోని రాజరాజేశ్వరి దేవికి, కొత్త పాలకవర్గం తమతోపాటు తెలుగుదేశంపార్టీ వత్యత్వం ఇప్పించిందా అనే సందేహం కల్గుతూంది.

రాజరాజేశ్వరి దేవాలయంలో ఇటీవల కొంతకాలంగా తరచు పార్టీ ప్రచారానికి ఉద్దేశించిన చిత్ర ప్రదర్శనలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును దేవుడిగా వర్ణించే సన్నివేశాల్యం వచనం దాత్యమెంటరీని సదేసదే చూపుతున్నారు. అవన్నీ ప్రభుత్వం పేరుమీదే అయినా పక్కాపార్టీ భజనలు.

కొత్త పాలకవర్గానికి 'దేవి'తోపాటు, అన్నపైకూడా అపార భక్తిప్రపత్తులుండవచ్చు. కానీ అందుకు దేవాలయాన్ని సాధనంగా వాడుకోవడం, భక్తులపై బలవంతంగా పార్టీ ప్రచారాన్ని రుద్దడం విచారకరం. దేవాలయ అధికారులైనా రాజకీయాల రొచ్చునుంచి రక్షించండి!

నెల్లూరు —వారణాసి కృష్ణమూర్తి

మిద్దెఇల్లు అమ్మబడును

నెల్లూరు అక్కసాలి బస్టాండుకు దక్షిణం శేషమ్మగార్డెన్స్‌లో డోర్ నెం. 15/784 ఎత్తరంగు మిద్దెఇల్లు (శ్రీ మదురూరు కోదండరామిరెడ్డి ఇంటికెదురు) 50 అంకణములు ఖాళీగాలో 35 అంకణములు కట్టబడి ఇంకా అన్నివసతులున్నవి కుది తలపెట్టయునవారు ఇంటివద్ద ఓనరు శ్రీ ఎ. మల్యసింగుగారితో సంప్రదించండి.

కోవూరు డి॥ము॥ కోర్టులో

E. P. 167/84

O. S. No. 185/83

శెట్టి మంగళరామిరెడ్డి —D.Hr.

విరువూరు రఘురామిరెడ్డి

S/o. రమణారెడ్డి అనువారికి —J.D.

D.H.R. ఈ నెంబరున పై తాలూకు స్థిరాస్తిని జప్తికి కోరినందున పై అనేక ఆరు వాయిదా అగు తేది 15-7-85 ఉ॥ 10 1/2 గంటకు పైకోర్టుకు హాజరై తెల్పుకోవలెను లేనిచో పై వరొక మందు ఏకపార్టీగా తీర్మానించబడును.

జి. సుందరరామయ్య

D.Hr. అడ్వొకేటు

కనుపించుటలేదు

ఎన్. విజయబాబు అను 8 సంవత్సరముల అబ్బాయి 27-6-85 తేదీ నుండి కనుపించుటలేదు. పి. ఎ. యం. హైస్కూలు వద్దనుండి తప్పిపోయాడు 3 అడుగుల ఎత్తు. చామనఛాయ కల్గి, కోలముఖం నుదుటిపై గాయంమాదిరి మచ్చ, చేతివ్రేళ్లకు పైభాగమున మచ్చ వున్నది. తప్పిపోయినప్పుడు గోధుమరంగు నిక్కరు, లైట్ బ్లూ షర్టు వేసుకొని ఉండినాడు. తనపేరు చెప్పగలడు. పోలికి తెలిపినవారికి తగు బహుమతి ఇవ్వబడును. దిగువ అడ్రసుకు తెలుపవలెను.

నూకల సాంబయ్య

ఏ. సి. నగర్ ఫోన్: 5126

శేక సుభంగలి సెక్స్‌టైల్స్

చిన్నబజారు - నెల్లూరు.

ప్రత్యేకమైన రికార్డులేవు; నీటివ అని నెంబర్లకు రెవెన్యూ పాలనానుభవం, పరిజ్ఞానం సున్న.... అంతా అగమ్యగోచరంగా, అయోమయంగా వుంది పరిస్థితి.

మండలాధికారిపై రైతు దౌర్జన్యం

సింగరాయకొండ మండలాధికారిపై 4 తేదీ ఉదయం ఒకరైతు చేయి చేసుకొని, దౌర్జన్యపూరితంగా వ్యవహరించారట.

పాకాల గ్రామానికి సంబంధించిన గోపాలకృష్ణారెడ్డి అనేరైతు పిడోవదిని మండల కార్యాలయానికి వెళ్ళాడట. అక్కడ మండలాధికారితో ఘర్షణ పెట్టుకొని, కొట్టడానికి దిగాడట. ఈలోగా అతని నిబ్బందివచ్చి, అడ్డుకోవటంతో, వారినికూడా కొట్టాడట. సింగరాయకొండ పోలీసులు అతన్ని అరెస్టుచేసి కావిలి కోర్టుకో హాజరుపరచారు.

విద్యుచ్ఛక్తి రాయితీ వట్టిమాటలేనా?

గతసంవత్సరం తీవ్రకరువు పరిస్థితులు ఏర్పడడంతో ప్రభుత్వం 5 హార్స్‌పవర్ లోపల విద్యుత్ను వాడుకునే రైతులకు కరెంటుఛార్జీల రాయితీ ఇచ్చినట్లు, రద్దుచేసినట్లు ప్రకటించారు. ఆ మూడునెలలూ రైతులదగ్గర కరెంటు బిల్లులు వసూలుచేయలేదు.

కాని,డొంగలవద్ద అన్నెల్లకు కుక్కలు మొరిగినట్లు విద్యుత్‌బోర్డు, ఇప్పుడా పాతబిల్లుల వట్టి కాని రైతులగొంతులపై కూర్చుని వసూలుచేస్తుంది. కొన్నితరాల రైతులకే ఈ రాయితీవర్తింపు అందరికీకాదని ఇప్పుడు చెప్తున్నారు.

ఒకసారి మూడునెలలబిల్లులకట్టమంటే ఎట్లావీలౌతుంది? అలస్యంచేస్తే, ఫీజులు పెడుక్కొని పోతున్నారు. విద్యుత్‌బోర్డుకు తన ఉగ్లక్ చేష్టలతో రైతులను ఇట్లా వేధించడంసమంజసంకాదు. అధికారులు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకొని, ఆ పాతబిల్లులను రద్దుచేయాలి. జిల్లా మంత్రికి ఇటువంటి విషయాలేవీ పట్టవా?

—ఒక రైతు

అకాశయానంలో మృత్యురక్కసి

రచన : కె. ఆదిశేషయ్య

మృత్యు ద్వారాలు తెరుస్తూంది,

శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానప్రగతి

అదుపులేని అద్భుతయుగాలు

మృత్యురక్కసి సాంకేతికాలు

అదివారంనాటి విమానప్రమాదం

కనీవినీ ఎరుగని దుష్టపరిణామం

తల్లడిల్లిపోయింది జాతి యావత్తూ

మంచెత్తిపోసింది శోకసాగరంలో

అండాంతర ప్రయాణాన్ని

సునాయాసం చేసిన జంబోజెట్

స్వార్థపరుల కిరాతకానికి

ముక్కలు చెక్కలై పోయింది

జెట్ లైనర్ నుజ్జునుజ్జై పోయింది

అట్లాంటిక్ సముద్రం లో అదృశ్యమై

పోయింది

అకాశయానంలో మృత్యురక్కసి

ప్రళయతాండవం చేసింది

పేరుపొందిన శాస్త్రవేత్త

ప్రతిభాశాలి - ప్రయోగశీలి

తరతమాత ముద్దుబిడ్డ నాయుడమ్మ

అహుతయినమేధ. యికలేడు మనకు

మండల కార్యాలయాలు మాతమూలగ్రిడులలో నెలకున్నాయి. అక్కడ తమకు సరైన రక్షణలేదని. భయంభయంగా ఉద్యోగం చేయవలసి వస్తున్నదని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు.

దరఖాస్తుల కొరత

10 తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయడానికి 9 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి కాని గడువు తీరిపోయినా కందుకూరు హైస్కూళ్ళకు దరఖాస్తులు రాలేదు స్కూళ్ళు చుట్టూ తిరిగి తిరిగి, విసిగివేసారిపోయిన తల్లి దండ్రులతో కొందరు వ్యక్తులు వ్యాపారంచేసి బాగా లాభపడ్డారు. పేదు ప్రైవేటుగా అప్లికేషన్లు అచ్చువేసి, ఒక్కొక్కటి 5 రూపాయల లెక్క అమ్మారట.

కందుకూరు టౌన్‌లోని రెండు హైస్కూళ్ళలో 400 మంది విద్యార్థులుంటే, కేవలం 85 మంది మాత్రమే పాసైనారు; మిగిలినవారు బడేసి రూపాయలిచ్చి అప్లికేషన్ కొనక తప్పలేదు ఇక చుట్టుప్రక్క హైస్కూళ్ల విద్యార్థుల గతికూడా ఇంతే.

—

కందుకూరు వార్తలు

(8వ పేజీ తరువాయి)

ఇబ్బందిపడవలసివస్తూంది. మండల కార్యాలయాలకు భవనవసతిలేదు; సిబ్బందికి గృహవసతిలేదు; పొరుగు గ్రామాలనుంచి వచ్చిపోవటానికి రాకపోకల సౌకర్యంలేదు; చాలినంత సిబ్బందిలేరు; పక్క గ్రామాల నుంచి నిత్యం కూడా

అధిక శ్రావణమాసం

జూలై 18 తేదీనుండి ఆగస్టు 16 తేదీ వరకు అధిక శ్రావణమాసము.

పుష్యమి కార్తె

19-7-1985 వ తేదీ శుక్రవారం రాత్రి 11-42 గంటలకు పుష్యమికార్తె ప్రవేశం, మనవృష్టి.

జూలై తిథులు

13 శని ఏకాదశి రా 1.08 గం. వ.

14 ఆది ద్వాదశి రా 2.44 గం. వ.

15 సోమ త్రయోదశి రా 3.58 గం వ

16 మంగళ చతుర్దశి తె 4.34 గం.వ.

17 బుధ అమావాస్య తె 4.58 గం.వ.

18 గురు అధిక శ్రావణ శుద్ధ పాడ్యమి తె 4.8 గం వ.

19 శుక్ర విదియ రా 3.28 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

అవిశ్వాసం ఊబిలో గూడూరు, కావలి చేర్మన్లు

కావలి, గూడూరు మునిసిపల్ కౌన్సిళ్ళ ఎన్నికలు ముగిశాయి. రెండింటిలోనూ తెలుగుదేశమే గెల్చింది. విశేషమేమిటంటే, ఈ పరిణామం ఇద్దరు మునిసిపల్ చేర్మన్లనూ గద్దె దింపడానికి మార్గం సుగమం చేశాయి.

కావలి 14 వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో అగ్రకృషీవలుడైన కర్రెద్దుల ఆనందరావు గెల్చారు. ఆయనకి 678 ఓట్లు, ఓడిపోయిన అవ్వారు రాధాకృష్ణయ్యకు 564 ఓట్లువచ్చాయి. మెజారిటీ 114 ఓట్లు, 28 ఓట్లు చెల్లలేదు.

ఈ ఎన్నికతో, 29 మంది సభ్యులున్న కౌన్సిల్లో ప్రతిపక్షం బలం 8కి పెరిగింది. ప్రస్తుత చేర్మన్, కాంగ్రెసీయుడుగా, యానాదిరెడ్డి అభ్యర్థిగానే ఏడాది క్రితం కుర్చీ ఎక్కారు. అయితే, ఎందువల్లనో అధికార పక్షంలోనే ఆయనపట్ల అసమ్మతులు మొదలైనాయి. చేర్మన్ను దించివేయాలని వారి పట్టుదల. యానాది రెడ్డి ఈ సమస్యను పరిష్కరించకుండా నాన్చడంవల్ల వారిలోనే ఒక అసమ్మతి వర్గం తయారైంది. పెరిగిన ప్రతిపక్షంతో, చేర్మన్ను దించివేయాలనే పట్టుదల వీరిలో హెచ్చినట్లుంది. ఇందుకు వ్యతిరేకత పెద్దగాలేదుగాని, కొత్త చేర్మన్ తమవారు కావాలని వారి షరతు. యానాది రెడ్డి ఒకవేళ అవిశ్వాసానికి తలఒగ్గినా, ఈ షరతుకు ఒప్పుకోరు. పాపం అసమ్మతీయులు ఊరకుండలేక చేర్మన్పై కిరోసిన్ లెక్కలతో అవినీతి ఆరోపణలు దస్త్రాలు ప్రభుత్వానికి పంపుతూ, కాలక్షేపం చేస్తున్నారు.

తెలుగుదేశం అసమ్మతీయులవాళ్ళో ఇంకేమీ పేరుపెట్టినవాళ్ళో తెలియదు కాని, కొండపనాయుడుగారికికూడా ఇద్దరు

ఉప ఎన్నికల్లో దేశం గెలుపు

కౌన్సిలర్లున్నారు. ఆయన తన బలాన్ని యానాదిరెడ్డికే అప్పజెప్తానని భావిస్తున్నారు.

ఈ లెక్కలన్నీ కూడితే, అవిశ్వాసం పెట్టి, చేర్మన్ను ఇంటికి పంపడం చాలా సులభమే కాని, ఆ తర్వాత ఎవరిని అందలమెక్కించాలనే మీమాంస ఎటూ తేలనందువల్ల, అసలు ఏకంగా కౌన్సిల్నే రద్దు చేయించేయడం మంచిదన్న భావం కూడా వీరిలో కల్గుతున్నదట. ఇందుకు తెలుగుదేశంవారేకాక, అసమ్మతి వర్గీయులు కూడా సుముఖులేనట. యానాది రెడ్డి నుంచే ఇంకా గ్రీన్సిగ్నల్ వచ్చినట్లు లేదు.

కౌన్సిల్ వచ్చినతర్వాత ఇద్దరు చేర్మన్లు మారినా, కల్గిన మేలేమీ లేదు కాబట్టి, నట్టారగొట్టుకోడానికి ఏదైనా ఒక్కటేనన్న వేదాంతంతో, నిర్లిప్తంగా వున్నారు పౌరులు.

●●●

గూడూరులోని 2 వ వార్డుకు జరిగిన ఎన్నికలో తె. దే. అభ్యర్థి శ్రీ వేగపాటి రామచంద్రారెడ్డి 481 ఓట్ల మెజారిటీతో గెల్చారు.

ఈ గెల్పుతో గూడూరు కౌన్సిల్లో తె. దే. బలం 12కి పెరిగింది. మొత్తం 24 మంది సభ్యులున్న ఇందులో కాంగ్రెసీయులు 10 మందే; సి పి ఐ, సి. పి ఎం. లకు చెరొకటి వున్నాయి.

చేర్మన్ శ్రీ మస్తానయ్య కాంగ్రెసీయుడు. ఆయన్ను దించడానికి గత ఏడాది యత్నిస్తే చివరిక్షణంలో వచ్చిన జి. ఓ. ఒకటి దాన్ని అడ్డంపేసింది. రేపు ఆగస్టులో మరోసారి అవిశ్వాస తీర్మానం పెట్టబోతారు. గెలుపుకూడా ఖాయమే; ఒక్క తెలుగుదేశానికి అందుకు సరిపడా బలంవుంది.

——

తిరుమల వాసులపైకినుక చంద్రబాబుదేనా?

తరతరాలుగా తిరుమలలో స్థిరనివాసం ఏర్పరచుకున్న తమను హఠాత్తుగా కొండపైనుంచి తరిమివేయాలని తీసుకున్న నిర్ణయం, దేవాలయ అభివృద్ధికోసం చేసింది కానేకాదని తిరుమలవాసుల దృఢాభిప్రాయం.

గత అసెంబ్లీ ఎన్నికల్లో తిరుమలలో కాంగ్రెస్పార్టీకి మెజారిటీ వచ్చింది. మబ్బు రామిరెడ్డి గెలుపుకు ఈ మెజారిటీయే కారణం! సాక్షాత్తు ముఖ్యమంత్రిగారి ముద్దుల అల్లుడి స్వంతజిల్లాలో, ప్రతిష్టాకరమైన తిరుమలలో కాంగ్రెసు అధిక్యం రావడం తె. దే. నాయకులకు కష్టం కల్గించిందని, ఆ కక్షతోనే తమను మెడబట్టి బయటకు గెంటుతున్నారని వాపోతున్నారు.

దీనికి తగినట్లేవుంది దేవస్థానం అధికారుల ధోరణికూడా! 10 తేది ధర్మకర్తలమండలి సమావేశం జరిగితే, తిరుమలవాసుల పునరావాసకరణ సమస్య ప్రస్తావనే జరగలేదు. కోట్లాది హిందువులంతా కలవరపడుతున్న ఈ సమస్యను అసలు సమస్యేకాదన్నట్లు తీసిపారేయడంలో అంతరార్థం అర్థంకాక తికమక పడుతున్నారు అందరూ!

ఇదిట్లావుంటే కొండపైనుంచి స్థానికులను గెంటివేయడానికి అధికారులు సాకుగా చూపుతున్న 'మాస్టర్ ప్లాన్' గతంలో రాష్ట్రపతి ఆమోదం పొందింది కాదని, చంద్రబాబు విరచితమైన సరిక్రొత్త పథకమనికూడా తెలుస్తున్నది, అన్నారావు, పి. వి. ఆర్. కె. ప్రసాద్ల హయాంలో రూపొందిన మాస్టర్ప్లాన్ అంత క్రూరంగా లేదు.

తమ సమస్యలను పదిరోజులలోపల పరిష్కరించకుంటే, తామంతా కుటుంబాలతోసహా ఇస్లాంమతంలో చేరదలచుకున్నామని మరోసారి ప్రజాకమిటీ ధర్మకర్తలమండలిని హెచ్చరించింది. ఈమేరకు వారొక ప్రకటన కూడా ఇచ్చా

మా విలేఖరి

రట. కొందరు ఇస్లాంమత పెద్దలుకూడా కొండపైకి వచ్చిపోతున్నట్లు తెలుస్తున్నది.

తిరుమలలో ఈరోజు పరిస్థితి పంజాబ్ లాగే పెనంలావుంది; నగరంలో యే అగ్నిపర్వతంపలెవుంది. చేతులు కాలక ముందే దీన్ని చల్లార్చకుంటే, పరిణామాలు దారుణంగా వుంటాయి.

ఖరీదైన కాటేజీలు

తిరుమలలో కాటేజీలు మరీ ఖరీదై పోయాయి. 10 తేది జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కొండపైని కాటేజీలన్నింటికీ అద్దెలను రెట్టింపు చేయాలని తీర్మానించారు. దీనివల్ల కనీస కాటేజీ ఛార్జి 20 రూపాయలైపోతుంది.

ఆదాయంతోపాటు ఆలయాధికారులకు ఆశకూడా పెరిగిపోతున్నట్లుందండీ! లేకుంటే ఈ దోపిడి ఏమిటి?

——



ఉత్తరక్రియలు

మా తండ్రి

పడియూాల దశరథరామయ్యగారు

3-7-85 తేది బుధవారం స్వర్గస్తులైరి.

వారి ఉత్తరక్రియలు

13-7-85 తేది శనివారం గూడూరు, కరణాలవీధిలో

మా స్వగృహమున జరుగును.

వారి ఆత్మకు దైవసాన్నిధ్యంలో చిరశాంతి కలగాలని

ప్రార్థిస్తున్నాము.

కుమారులు : జనార్దనరావు, విజయకుమార్, రమేష్బాబు

కోడలు : ప్రభావతి

కుమార్తెలు, అల్లుళ్ళు : వాగిరెడ్డి స్వర్ణలత-రామారావు, పసుపులేటి సుమతి-రాజబాబు

మనుమలు, మనుమరాళ్ళు : శాంతికుమార్, సీతామహాలక్ష్మి, కిరణ్మయి.

Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparaluvari Street, Nellore (A.P.)